**విలేఖరులు కావలెను**

ప్రత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 సంచిక : 5 శుక్రవారం, ఏప్రిల్ 5, 2024 RNI NO: APTEL16151 పేజీలు : 8 వెల : 2


## మళ్లీ అధికారంలోకి రాగానే వలంటీర్ వ్యవస్థపై తొలి సంతకం: సీఎం జగన్

తిరుప : మరో ఐదు వారాల్లో ఎన్నికలనే కురుక్షేత్ర మహా సంగ్రామం జరగనుంది. ప్రతీ వర్గం మంచి చేసే మనం.. మోసం చేసే చంద్రబాబు కూటమి తలపడతున్నాం. జగన్‌ను ఓడించాలని వాళ్లు.. పేదలను గెలిపించాలని మనం. మరో చారిత్రక విజయం దక్కించుకోవడం కోసం సిద్ధమా? అని నాయుడుపేట ప్రజా ప్రభం జనంను ఉద్దేశించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రసంగించారు. తిరుపతి జిల్లా పరిధిలో గురువారం మేమంతా సిద్ధం బస్సు యాత్ర కొనసాగింది. సాయంత్రం నాయుడుపేటలో జరిగిన బహిరంగ సభలో సీఎం జగన్ ప్రసంగించారు. "ఇవి కేవలం ఎమ్మెల్యేలు, ఎంపీలను ఎన్నుకునేందుకు జరుగుతున్నవి కావు. పేద సామాజిక వర్గ భవిష్యత్తును నిర్ణయించే ఎన్నికలు. ఈ ఓటు కేవలం ప్రజా ప్రతినిధుల్ని ఎన్నుకునేందుకు కాదు.. మన తలరాతను, మన భవిష్యత్తులను మనంతట మనమే రాసుకునేందుకని గుర్తు ఉంచుకోండి" అని సీఎం జగన్ గుర్తు చేశారు. .. "నాయుడుపేటలో ఇవాళ జన ప్రభంజనం కనిపిస్తోంది. ఇసుక వేస్తే రాలనంత ఓ జన సముద్రం కనిపిస్తోంది ఇక్కడ. ప్రభంజనం అనే పదానికి అర్థం చెబుతూ.. మంచి చేసిన ప్రభుత్వానికి మద్దతుగా.. ఇంటింటికి జరిగిన లబ్ధికి అడ్డుతలుగుతున్న దుష్టచతుష్టయం పై యుద్ధం ప్రకటించడానికి వచ్చిన అన్నదమ్ములు, అక్కచెల్లెమ్మలు, అవ్వలు, తాతలు, సోదరుడు స్నేహితులు అందరికీ మీ జగన్.. మీ బిడ్డ రెండు చేతులు జోడించి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాయి. ఆ దుష్ట చతుష్టయాన్ని ఓడించేందుకు మీరంతా సిద్ధమా? అని సీఎం జగన్ గర్జించే గొంతుకతో ప్రశ్నించగా.. సిద్ధం అంటూ అవతలి నుంచి బదులు వచ్చింది. ఈ ఎన్నికలు రెండు భావజాలాలు.. పేదల అనుకూల భావజాలం, పెత్తందారుల అనుకూల భావజాలం మధ్య జరుగుతున్న సంఘర్షణ. అన్ని వర్గాలకు మనం మంచి చేశాం. 75 శాతం నా అని పిలుచుకునే సామాజిక వర్గాలకు డీబీటీ ద్వారా నేరుగా అకౌంట్లలో నగదు జమ చేసి లబ్ధి అందించాం. పెన్షన్లను మూడు వేల రూపాయాలకు పెంచుకుంటూ వచ్చాం. ఒకటో తేదీన వలంటీర్ల రూపంలో పెన్షన్లు ఇంటి వద్దకే అందించాం. అలాంటిది.. తన మనిషితో ఫిర్యాదు చేయించి పెన్షన్ల పంపిణీన్ని అడ్డుకున్నది చంద్రబాబు. పేదలకు ఇళ్ల




పట్టాలు అందవద్దని కోర్టులకు వెళ్లారు. పేదల భవిష్యత్తు కొరకు.. అండగా తోడుగా నిలబడేందుకు మీరంతా కూడా సిద్ధమా? అని అడుగుతున్నా అని సీఎం జగన్ మరోసారి ప్రశ్నించారు. రాజకీయాలు నిజంగా దిగజారిపోయాయి. చెడిపోయాయి. ఏ స్థాయికి అంటే.. అవ్వాతాతలకు ఇంటి వద్ద ఇచ్చే పెన్షన్లను.. తాము చెబితేనే చంద్రబాబునాయుడు ఆపించారని అహంకార ధోరణితో వాళ్ల పార్టీ ఎమ్మెల్యేల అభ్యర్థులు(రాజమండ్రి టీడీపీ అభ్యర్థి ఆదిరెడ్డి వాసు పేరు ప్రస్తావన) చెప్పారు. సిగ్గు లేకుండా చెప్పుకుంటున్నారో చూస్తున్నాం. చంద్రబాబు దుర్మార్గం వల్లే 31 మంది అవ్వా, తాతలు ప్రాణాలు కోల్పోయారు. చంద్రబాబును హంతకుడు అందాం.. అంతకంటే దారుణంగా చెబుదామా?.వలంటీర్ వ్యవస్థతో చంద్రబాబు గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. రాష్ట్రంలో 66 లక్షల మంది పెన్షన్లు అందుకుంటున్నారు. జూన్ 4వరకు ఓపిక పట్టండి. మళ్లీ మన ప్రభుత్వమే రాబోతోంది. తొలి సంతకం వలంటీర్ వ్యవస్థపైనే చేసి.. పెన్షన్ల పంపిణీ కొనసాగిస్తాం అని సీఎం జగన్ ప్రకటించారు.

## గతంలో ఏ ముఖ్యమంత్రిని అయినా సైకో అన్నామా?: చంద్రబాబు

టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు పశ్చిమ గోదావరి జిల్లా గోపాలపురంలో ప్రజాగళం సభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ, టీడీపీ శ్రేణులు స్పీడు పెంచాలని, ఫ్యాన్ తుక్కు తుక్కు అయిపోవాలని పిలుపునిచ్చారు. గతంలో ఏ ముఖ్యమంత్రిని కూడా సైకో అనలేదని, ఇప్పుడెందుకు అంటున్నామో ఆలోచించాలని అన్నారు. టీడీపీ సభలో సైకో పాట పెడితే ప్రజలు ఉత్సాహంగా డ్యాన్స్ చేయడం చూస్తుంటే, వారిలో ఎంత ఆవేశం ఉందో అర్థమవుతోందని చంద్రబాబు వివరించారు. మే 13న జరిగే ఎన్నికల్లో ఇక్కడి ప్రజలు రెండు బటన్లు నొక్కాలని, ఒక బటన్ సైకిల్ పై వెంకట్రాజు కోసం నొక్కాలని, మరో బటన్ పార్లమెంటు అభ్యర్థి పురందేశ్వరి కోసం కమలం గుర్తుపై నొక్కాలని పిలుపునిచ్చారు. మీరు నొక్కే బటన్ తో ఉత్తుత్తి బటన్ నొక్కేవాడ్ని ఇంటికి పంపిద్దాం అని వ్యాఖ్యానించారు. "ఈ సీఎం ఎంత మోసం చేస్తాడంటే... అన్నీ నంగనాచి కబుర్లు చెబుతాడు. మొదట సిద్ధం అన్నాడు... ఇప్పుడు మేమంతా సిద్ధం అంటున్నాడు. ఒక్కో మీటింగ్ కు 1500 బస్సులు... వీళ్ల అబ్బ సొమ్మా, ఈ రాష్ట్రం వీళ్ల తాత జాగీరా? మనుషులకు డబ్బులిచ్చి, బిర్యానీ పెట్టి, మద్యం పోయించి మత్తులో ముంచి... వాళ్లను మీటింగ్ కు తీసుకొస్తున్నారు... అవునా, కాదా? రాకపోతే పెన్షన్లు ఇవ్వబోమని బెదిరిస్తున్నారు... మీ తాత సొత్తా? ధర్మాన్ని మనం కాపాడుకుంటే ఆ ధర్మం మనల్ని కాపాడుతుంది. పోలవరం ఇక్కడే ఉంది... దేశంలోనే అతి పెద్ద ప్రాజెక్టు. భారీ వరద సంభవిస్తే 50 లక్షల క్యూసెక్కుల నీళ్లు వస్తాయి. ఇది ఇక బహుళ ప్రయోజక ప్రాజెక్టు. దీని ద్వారా 2 వేల టీఎంసీల నీటిని వాడుకోవచ్చు. తద్వారా ఈ రాష్ట్రంలో కరవు అనే



మాటే వినిపించదు. ఆనాడు 2014లో ఇక్కడ నేను గెలిచాను, ఢిల్లీలో మోదీ గారు గెలిచారు. నేను ప్రమాణస్వీకారం చేయకముందే ప్రధాని మోదీని ఒక మాట అడిగాను. ఏడు మండలాలు తెలంగాణలోనే ఉండిపోయాయి... అవి అక్కడే ఉంటే ప్రాజెక్టు సాధ్యం కాదు, అందుకే మీరు దయతలచి ఆ ఏడు మండలాలు మాకు ఇస్తేనే ప్రమాణస్వీకారం చేస్తానని చెప్పాను. ఆ ఏడు మండలాలు ఏపీకి రావడానికి కారణం నేనే. ఆ ఏడు మండలాలు మనకు రాకపోతే ఇవాళ పోలవరం ప్రాజెక్టే లేదు. అధికారంలో ఉన్నప్పుడు పోలవరం ప్రాజెక్టును 28 సార్లు సందర్శించాను, 82 సార్లు వర్చువల్ గా సమీక్షలు నిర్వహించాను. ఈ జగన్ అధికారంలోకి వస్తూనే 2021 నాటికి పోలవరం పూర్తి చేస్తానన్నాడు. మళ్లీ 2022కి మార్చాడు.... ఇప్పుడైతే ఎప్పుడు పూర్తి చేస్తాడో చెప్పే పరిస్థితి కూడా లేదు. డయాఫ్రం వాల్ కొట్టుకుపోయేలా చేశాడు, కాఫర్ డ్యాం నాశనం చేశాడు" అంటూ చంద్రబాబు ధ్వజమెత్తారు.

## లీగల్ నోటీసులు అందలేదు... వాట్సాప్‌లో చూశా: మంత్రి కొండా సురేఖ



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పంపించిన లీగల్ నోటీసులు తనకు అందలేదని మంత్రి కొండా సురేఖ పునరుద్ఘాటించారు. నిన్న కూడా ఆమె ఈ అంశంపై స్పందించారు. గురువారం మరోసారి కేటీఆర్ పంపించారన్న నోటీసులపై స్పందించారు. తనకు ఎలాంటి నోటీసు అందలేదని... వాట్సాప్‌లో చూశానని తెలిపారు. కేటీఆర్ తన నోటిని అదుపులో పెట్టుకోవాలని హెచ్చరించారు. ఫోన్ ట్యాపింగ్ చేశామని చెప్పేది అతనే... ఆ తర్వాత చేయలదని చెప్పేది కూడా అతనే అని విమర్శించారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ఎవరు అధికారంలో ఉంటే వారే బాధ్యులు అవుతారని... అందుకే బీఆర్ఎస్ బాధ్యత వహించాలన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఫోన్ ట్యాపింగ్ ద్వారా డబ్బులు తీసుకున్నారని ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్ కేసు వ్యవహారాన్ని ముఖ్యమంత్రి, అధికారులు చూసుకుంటారని మంత్రి అన్నారు. విచారణలో అన్ని విషయాలు తెలుస్తాయని వ్యాఖ్యానించారు.

## ఢిల్లీ మద్యం కేసులో ప్రణాళికలు రచించింది కవితే: ఈడీ

**కవిత తన ఫోన్ డేటాను డిలీట్ చేశారన్న ఈడీ**

**విచారణలో తాము అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇవ్వలేదన్న ఈడీ**

**కవిత నుంచి 10 ఫోన్లను స్వాధీనం చేసుకున్నామని, అన్నీ ఫార్మాట్ చేసిందని వెల్లడి**

ఢిల్లీ మద్యం కేసులో కవితకు వ్యతిరేకంగా చాలా ఆధారాలు ఉన్నాయని ఈడీ తెలిపింది. అసలు మద్యం పాలసీ కుంభకోణానికి కవితనే ప్రణాళికలు రచించారని పేర్కొంది. కవిత తన ఫోన్ డేటాను డిలీట్ చేశారని పేర్కొంది. ఆమెను



పది రోజుల పాటు కస్టడీకి తీసుకొని విచారించామని, కానీ తాము అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇవ్వలేదన్నారు. కవిత నుంచి 10 ఫోన్లను స్వాధీనం చేసుకున్నామని, వాటన్నింటినీ ఫార్మాట్ చేసి ఇచ్చారని ఈడీ పేర్కొంది. విచారణకు హాజరు కావాలని నోటీసులు ఇచ్చిన తర్వాత కూడా నాలుగు ఫోన్లను ఫార్మాట్ చేశారని తెలిపింది. నిందితులకు చెందిన వందలకొద్ది డిజిటల్ డివైజ్‌లను ధ్వంసం చేశారని ఈడీ పేర్కొంది.

## పదేళ్లు అధికారంలో ఉండి ఫోన్ ట్యాపింగ్‌తో సంబంధం లేదంటారా?: మల్లు భట్టివిక్రమార్క

**పదేళ్లు పాలించారు కాబట్టి ఈ వ్యవహారంలో వారికి బాధ్యత ఉంటుందని వ్యాఖ్య**

**దేశ భద్రత కోసం, ఉగ్రవాదులను పట్టుకోవడానికి ఫోన్ ట్యాపింగ్ చేస్తారన్న భట్టివిక్రమార్క**

**ప్రతిపక్ష నేతలను నిర్వీర్యం చేసేందుకు ఫోన్ ట్యాపింగ్ చేస్తారా? అని ధ్వజం**

**ఇతరుల వ్యక్తిగత జీవితాల్లోకి తొంగిచూసే హక్కు మీకు ఎవరు ఇచ్చారు? అని ఆగ్రహం**



పదేళ్లు అధికారంలో ఉండి ఇప్పుడు ఫోన్ ట్యాపింగ్‌తో మాకేం సంబంధం అంటారా? అని బీఆర్ఎస్ నేతలపై ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క మండిపడ్డారు. పదేళ్లు పాలించారు కాబట్టి ఈ వ్యవహారంలో వారికి బాధ్యత ఉంటుందన్నారు. దేశ భద్రత కోసం, ఉగ్రవాదులను పట్టుకోవడానికి ఫోన్ ట్యాపింగ్ చేస్తారన్నారు. కానీ ప్రతిపక్ష నేతలను నిర్వీర్యం చేసేందుకు ఫోన్ ట్యాపింగ్ చేస్తారా? అని ధ్వజమెత్తారు. ఇతరుల వ్యక్తిగత జీవితాల్లోకి తొంగిచూసే హక్కు మీకు ఎవరు ఇచ్చారు? అని ప్రశ్నించారు. భార్యాభర్తలు ఏం మాట్లాడుకుంటున్నారు? వ్యాపారులు ఏం మాట్లాడుకుంటున్నారు? అధికారులు ఏం మాట్లాడుకుంటున్నారు? జడ్జిలు ఏం మాట్లాడుకుంటున్నారు? ఇలా అందరి జీవితాల్లోకి... వంటగదుల్లోకి... బెడ్రూంలలోకి వెళ్లి చూస్తారా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫోన్ ట్యాపింగ్ పౌరుల భద్రతకు పెను ప్రమాదమన్నారు. మీ రాజకీయ, వ్యక్తిగత అవసరాల కోసం ఫోన్ ట్యాపింగ్ చేశారని బీఆర్ఎస్ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యక్తిగత సమాచారం ఎలా వచ్చిందో విచారణలో తేలుతుందన్నారు. అధికారాన్ని అడ్డు పెట్టుకొని ప్రజాస్వామ్యాన్ని హత్య చేశారన్నారు.

## ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కేసీఆర్ కుటుంబం బీఆర్ఎస్ గుర్తింపు రద్దు చేయాలి: కిషన్ రెడ్డి

**ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కేసీఆర్, ఆయన కుటుంబం ప్రమేయం ఉందని ఆరోపణ**

**ప్రయివేటు వ్యక్తుల ఫోన్లను ట్యాపింగ్ చేసి బెదిరించి డబ్బులు వసూలు చేశారన్న కిషన్ రెడ్డి**

**బీఆర్ఎస్ గుర్తింపు రద్దు చేయాలని కోరుతూ ఈసీని కలుస్తామని వెల్లడి**

ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కేసీఆర్, ఆయన కుటుంబ సభ్యుల ప్రమేయం ఉందని తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రయివేటు వ్యక్తుల ఫోన్లను ట్యాపింగ్ చేసి వారిని బెదిరించి డబ్బులు వసూలు చేశారని ఆరోపించారు. గురువారం ఆయన హైదరాబాద్‌లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ... పోలీసుల విచారణలో ప్రముఖుల ఫోన్లు ట్యాప్ చేశారని తేలిందని పేర్కొన్నారు. దేశ భద్రతకు భంగం కలిగేలా ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం ఉందని మండిపడ్డారు. పారిశ్రామికవేత్తలు, వ్యాపారస్తులు, సమాజంలోని ప్రముఖుల ఫోన్లను ట్యాప్ చేశారన్నారు. రాజకీయాలకు సంబంధం లేని వారి ఫోన్లను కూడా ట్యాప్ చేశారని మండిపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కేసీఆర్, ఆయన కుటుంబ సభ్యుల ప్రమేయం ఉన్నట్లుగా వెల్లడవుతోందన్నారు. ఇది చాలా తీవ్రమైన అంశమని, ఫలితాలు కూడా తీవ్రంగానే ఉంటాయని హెచ్చరించారు. రాజకీయ లబ్ధి పొందేందుకు ఫోన్ ట్యాపింగ్ చేశారన్నారు. ప్రతిపక్షాల ఫోన్లను ఇష్టారాజ్యంగా, అక్రమంగా ట్యాప్ చేశారన్నారు. ఫోన్ ట్యాపింగ్‌తో బీఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున డబ్బులు వసూలు చేశారని ఆరోపించారు. ఉప ఎన్నికల సమయంలోనూ మా అభ్యర్థులు, నాయకుల ఫోన్లను ట్యాపింగ్ చేశారన్నారు. ఫోన్ ట్యాపింగ్ నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ



గుర్తింపును రద్దు చేయాలని కిషన్ రెడ్డి కోరారు. ఈ మేరకు తాము కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తామన్నారు. కేసీఆర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. బీఆర్ఎస్ అధినేతపై కఠినమైన చర్యలు తీసుకోవాలన్నారు.



## ఎన్నికల సన్నాహక సమావేశాన్ని జయప్రదం చేయాలి
## మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య

తుంగతుర్తి ప్రతినిధి ఏప్రిల్ 4 జన సముద్రం న్యూస్సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలో పత్రికా విలేకరుల సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య మాట్లాడుతూ....ఈనెల 6న నాగారంలోని ఆనంద గార్డెన్స్ లో జరిగే నియోజకవర్గ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశాన్ని జయప్రదం చేయాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య కోరారు. గురువారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్ యాదవ్ ను గెలిపించేందుకు ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలన్నారు. సన్నాహక సమావేశానికి మండలంలోని అన్ని గ్రామాల నుంచి బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో..... బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, గోపగాని శ్రీనివాస్ గౌడ్, తడకమల్ల రవికుమార్, మల్లెపాక వెంకన్న, ఉప్పుల నాగమల్లు, గోపగాని వెంకన్న గౌడ్, మురళి, సాయి తదితరులు పాల్గొన్నారు.



## పది లక్షల జనాలతో జన జాతర సభ
### లక్షలాదిగా తరలివచ్చి సభను విజయవంతం చేయాలి
### ఐటీ శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి దుద్దిల్ల శ్రీధర్ బాబు

జనసముద్రం న్యూస్,మహేశ్వరం ప్రతినిధి ఏప్రిల్ 04: 10 లక్షల జనాలతో తుక్కుగూడలోని రాజీవ్ గాంధీ సభా ప్రాంగణంలో జన జాతర సభను విజయవంతం చేయాలని ఐటీ శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం సాయంత్రం తుక్కుగూడలో ఈనెల 6న జరిగే జన జాతర సభను విజయవంతం చేయాలని కోరుతూ బహిరంగ సభ ఏర్పాట్లను నియోజకవర్గ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి తో కలిసి వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత ప్రభుత్వ పెద్దలు ఓట్ల రాజకీయాలకు పాల్పడుతున్నారని అన్నారు. అన్ని డిపార్ట్మెంట్లను వినియోగించుకొని ప్రజాధనాన్ని విచ్చలవిడిగా దుర్వినియోగానికి పాల్పడ్డారని వారు మండిపడ్డారు. గత ప్రభుత్వంలో జరిగిన అవినీతి ఆరోపణలపై ప్రతి ఒక్కరిపై చట్టపరంగా తగు చర్యలను సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ తీసుకుంటుందని వారు తెలిపారు. తెలంగాణ ప్రజలను మరోసారి మభ్యపెట్టి ఓట్లను అడిగేందుకు మాజీ సీఎం కేసీఆర్ మళ్ళీ ప్రజల మధ్యకు వస్తున్నారని వారు ధ్వజమెత్తారు. మాటల గారడీతో గతంలో పాలనను కొనసాగించడం జరిగిందని అన్నారు. ఈ సభా ప్రాంగణం ద్వారానే రేపు జరగబోయే పార్లమెంట్ ఎన్నికలకు శంఖారావం పూరించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ నాయకుడు రోహిత్ చౌదరి, ప్రభుత్వ సలహాదారు వేం. నరేందర్ రెడ్డి, జడ్పీ చైర్పర్సన్ తీగల అనితహరి నాథ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, నియోజకవర్గ నాయకులు దేప భాస్కర్ రెడ్డి, ఏనుగు జంగారెడ్డి, బడంగ్పేట్ మేయర్ పారిజాత నర్సింహారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కూ న యాదయ్య, వత్తుల రఘుపతి, కాకి ఈశ్వర్, బంగారుగళ్ళ లాజర్ తదితరులు పాల్గొన్నారు.




## మంచిర్యాల జిల్లా జన్నారం
## మండలంలోని స్థానిక శ్రీ కృష్ణవేణి టాలెంట్

జన్నారం జన సముద్రం న్యూస్: ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నందు గ్రాండ్ పేరెంట్స్ డే (ఆశీర్వాద్) కార్యక్రమం న పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ కస్తూరి సతీష్ కుమార్ ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల అమ్మమ్మ, నాయనమ్మ, తాతయ్యలతో పాఠశాల ప్రాంగణం గురువారం రోజున కళకళలాడింది. దీనితో పాటుగా చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. పాఠశాలకు విచ్చేసిన విద్యార్థుల గ్రాండ్ పేరెంట్స్ కి ఆటలు, వినోద భరితమైన కార్యక్రమాలు నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులను ఇచ్చారు. ఈ సంద్భంగా కస్తూరి సతీష్ కుమార్ మాట్లాడుతు నేటి తరంలో కనుమరుగవుతున్న బంధాలను దృఢ పర్చుకునేలా తమ పాఠశాల విద్యార్థులకు, విద్యాబుద్ధులు నేర్పించడమే తమ లక్ష్యమని అన్నారు. పెద్దలపట్ల గౌరవం, అనురాగం కలిగి ఉండటం, ఎదుటివారికి సహాయపడటం, దేశభక్తి, విజ్ఞానం పట్ల ఆసక్తి వంటి ఎన్నో విషయాలను నేర్పుతున్నట్లు తెలిపారు. ముందు తరాలు, వాటి మూల కారకులైన అమ్మమ్మ, నాయనమ్మ, తాతయ్యలతో ఎలా మెలగాలో విద్యార్థులకు గుర్తు చేసినట్లు తెలిపారు. పిల్లలు తమ జీవితాల్లో ప్రేమగల నానమ్మ, అమ్మమ్మ, తాతలను కలిగి ఉంటే, ఈ తరాల మధ్య సంబంధాలు ఎంత ప్రత్యేకమైనవి, ముఖ్యమైనవిగా ఉంటాయో తెలుస్తుందని అన్నారు. తాతా, అమ్మమ్మల దినోత్సవం తమ పాఠశాలలో జరుపుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ వావిలాల రాజేందర్ వైస్ ప్రిన్సిపాల్ దోమల కృష్ణవేణి, ఇంచార్జ్ సంగీత, గ్రాండ్ పేరెంట్స్ కొంతం శంకరయ్య లెక్కల మల్లయ్య, వావిలాల సత్యనారాయణ , భాస్కర్ రాజు విద్యార్థుల తాతయ్యలు అమ్మమ్మలు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పైళ్ల బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్

యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్.04,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామ వాస్తవ్యులు బీబీనగర్ మండల వైస్ ఎంపిపి వాకిటి గణేష్ రెడ్డి కుమారుడి వివాహానికి విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి మరియు బీఆర్ఎస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేష్.ఈ కార్యక్రమంలో మండల మాజీ రైతుబంధు కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి, మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ ఆల్వా మోహన్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ చీర ఐలయ్య,మాజీ ఎంపిటిసిలు కడెం చంద్రశేఖర్,ఒగ్గు పాండు,మండల మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు మంచాల రవికుమార్,మాజీ సర్పంచ్ పిఎసిఎస్ డైరెక్టర్ సంకూరి నాగరాజు,నాయకులు పంజాల సతీష్ గౌడ్,పంజాల రమేష్ గౌడ్,దొంతిరెడ్డి శ్రీనివాసరెడ్డి,ఆల్వా బస్వారెడ్డి,జక్కి నాగేష్,ఎరుకల నాగరాజు,మీసాల రాములు,పేదవతి గణేష్,పచ్చిమట్ల వంశీ గౌడ్,మున్నా తదితరులు పాల్గొన్నారు.



# వాహన దారుల ఇక్కట్లు ప్రజల కళ్ళలో వరి పొట్టు
### ప్రయాణికులకు ఇబ్బంది కలిగిస్తున్న రైస్ మిల్లు



జన సముద్రం దేవరకొండ ప్రతినిధి ఏప్రిల్బీ 4 డిండి మండలం లో చెరుకుపల్లి స్టేజ్ నుండి చెరుకుపల్లి ఊరిలోకి వెళ్తున్న దారిలో గల శ్రీ శ్రీనివాస రైస్ మిల్లు నుండి వరిపొట్టు విడుదల అయ్యి రోడ్డు మీదుగా పోయే వాహనదారులకు, కాలినడక దారులకు కళ్ళ లో ఈ



వరిపొట్టు, దుమ్ము పడి ఇబ్బందులకు గురవుతున్నారు, వాహణ దారులు మోటార్ సైకిళ్ళు కిందపడిన సందర్భాలు కలవు మిల్లు వారికి పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు ఇకనైనా అధికారులు ఈ సమస్య ను గుర్తించి మిల్లు వారు వరిపొట్టు దుమ్ము రోడ్డు పైకి రాకుండా పెద్ద గోడ లేదా ఇంకేదైనా రోడ్డుకు అడ్డుగా ఉండేలా ఏర్పాట్లు చేసుకొనేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు లేనిచో గ్రామస్థులు కలెక్టర్ కి ఫిర్యాదు చేస్తామని తెలియజేసారు



## నాంపల్లి మండల టిపిసిసి
## సోషల్ మీడియా కోఆర్డినర్ కుమార్ ఆధ్వర్యంలో
### మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కత్తి రవీందర్ రెడ్డికి సన్మానం

జనసముద్రం న్యూస్ నాంపల్లి ఏప్రిల్ 04 నల్లగొండ జిల్లా నాంపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కత్తి రవిదర్ రెడ్డి గారి నివాసంలో టిపిసిసి మండల అధ్యక్షుడు కుమార్ ఆధ్వర్యంలో జరిగిన వివిధ గ్రామాల నూతనంగా ఎన్నికైన సోషల్ మీడియా విలేజ్ కో. అర్టినర్ల ముఖ్య సమావేశం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కత్తి రవీందర్ రెడ్డి హాజరయ్యారు. రవీందర్ రెడ్డి మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన ప్రతి ఒక్క విలేజ్ సోషల్ మీడియా కో. అర్టినర్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ సోషల్ మీడియాలో కాకుండా రానున్న ఎన్నికలలో సర్పంచ్,వార్డు మెంబర్, జడ్పిటిసి, లకు పోటీ చేయాలని అన్నారు. మీ ప్రతి ఒక్క గ్రామంలో ఉన్న సర్పంచ్ తో మీరు సమానం అని ప్రతి ఒక్కరూ తమ తమ బాధ్యతలకు న్యాయం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల టీపీసీసీ సోషల్ మీడియా కో అర్టినర్లు పాల్గొన్నారు.

## ఉపాది హామీ కార్మికులకు
## వేసవి తాపం వడదెబ్బ అధికారుల సలహాలు



జన సముద్రం న్యూస్ రిపోర్టర్ ప్రతినిధి ఏప్రిల్ 4 మల్లారెడ్డిపేట్ ఉపాధి హామీ కార్మికులకు అవగాహన మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం సెంటర్ గవర్నమెంట్ ప్రవేశపెట్టిన 100 రోజుల పథకం ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ ఫీల్డ్ అసిస్టెంట్ జాగ్రత్తలు వివరించడం జరిగింది ప్రతి ఒక్కరు భోజనం చేసి రావలెను రెండు లీటర్ల నీళ్లు ప్రతి ఒక్కరు తీసుకు రాగలరు కోరడం జరిగింది టెక్నికల్ అసిస్టెంట్ ఫీల్డ్ అసిస్టెంట్ గ్లూకోస్ ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందజేయడం జరుగుతుంది కూల్ వాటర్ సదుపాయం కల్పించడం జరిగినదిపని యొక్క వివరాలు మహాత్మా గాంధీ ఉపాధి పథకం ఇంతకు ముందు చెల్లించు వివరాలు 270 రూపాయలుఇప్పుడు చెల్లిస్తున్న రూపాయలు300 రూపాయలు పెంచడం జరిగింది మహాత్మాగాంధీ ఉపాధిహామీ పథకం గవర్నమెంట్ రూల్స్ ప్రకారం4 గంటల పని చేయడం ముఖ్యమైనది ఉదయం ఏడు గంటల నుండి 11 గంటల వరకు మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం టెక్నికల్ అసిస్టెంట్ ఫీల్డ్ అసిస్టెంట్ గవర్నమెంట్ రూల్స్ ప్రకారం పని చేయించడం జరుగుతుందికొలతల వివరాలు రెండు గజాల పొడవు గజము అడ్డము పొడవు లోతు అర్ధ మీటర్ మహాత్మాగాంధీ ఉపాధి పథకంకొలతలు ద్వారా వేత నం చెల్లించడం జరుగును మహాత్మా గాంధీ ఉపాధి పథకం ద్వారా టెక్నికల్ అసిస్టెంట్ ఫీల్డ్ అసిస్టెంట్మినిమము కొలతల ప్రకారము 250 రూపాయలు ప్రతి ఒక్కరు తీసుకో న్న గలరని పని చేయగలరని వివరించడం జరిగింది మహాత్మాగాంధీ ఉపాధి పథకంను ప్రజలు ఉపాధి కార్మికులు వినియోగించుకోగలరని కోరడం జరిగింది



### జిల్లా మాజీ గ్రంథాలయం చైర్మెన్ జడల అమరేందర్ కి జన్మదిన శుభకాంక్షలు తెలిపిన కూనూరు గ్రామశాఖ అధ్యక్షులు పాశం మహేష్

యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్.04,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ఉద్యమ నాయకులు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు యాదాద్రి జిల్లా మాజీ గ్రంథాలయం చైర్మెన్ జడల అమరేందర్ జన్మదిన శుభ సందర్భగా వారి నివాసగృహంలో కలిసి శాలువాతో సన్మానం చేసి జన్మదిన శుభకాంక్షలు తెలిపిన కూనూరు గ్రామ బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు పాశం మహేష్.ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కొలుపుల అమరేంధర్,భువనగిరి మున్సిపాలిటీ మాజీ చైర్మెన్ ఎనబోయిన ఆంజనేయులు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు జడల యాశీల్ గౌడ్ పాల్గొన్నారు.



## వివాహ శుభకార్యంలో పాల్గొన్న నాయకులు

దామరచర్ల మండలం.ఏప్రిల్ 4.(జనసముద్రం న్యూస్):దామరచర్ల మండల కేంద్రంలోని లక్ష్మారెడ్డి ఫంక్షన్ హాల్ లో ఇర్కిగూడెం గ్రామ వాస్తవ్యులు బయ్య లక్ష్మయ్య యాదవ్ వారి కుమారుడు బయ్య మహేష్ యాదవ్ వివాహ శుభకార్యానికి దామరచర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజుల శ్రీనివాస్ నాయుడు,బీసీ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పగిడి జీడయ్య యాదవ్,కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు సయ్యద్ ఖాదర్, ఎంఆర్ పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సందాల శంభయ్య,యువజన నాయకులు బైరం గోపి పాల్గొని నూతన వధూవరులకు వివాహ శుభాకాంక్షలు తెలిపారు.



## వివాహ వేడుకకు హాజరై నూతన
## వధూవరులను ఆశీర్వదించిన మండల నాయకులు

యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామ వాస్తవ్యులు బీబీనగర్ మండల వైస్ ఎంపిపి వాకిటి గణేష్ రెడ్డి కుమారుని వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన బీబీనగర్ పిఎసిఎస్ చైర్మెన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి,నెమరగోముల మాజీ ఉపసర్పంచ్ మెట్టు మోహన్ రెడ్డి,నాయకులు కొమ్మిడి సుభాష్ రెడ్డి,ఎండి సలీం ఖాన్,కోరిమీళ్ల కృష్ణారెడ్డి తదితరులు.



## వివాహ వేడుకలో పాల్గొన్న కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల,ఎమ్మెల్యే కుంభం కాంగ్రెస్ పార్టీ నాయకులు

యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్.04,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం గూడూరు గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు బద్దం వాసుదేవ రెడ్డి వివాహం ఔషపూర్ పిపిఆర్ కన్వెన్షన్లో జరిగింది.ఈ వివాహ వేడుకల్లో పాల్గొనడానికి వచ్చిన భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డితో కలిసి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ చైర్మెన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు పొట్టోల్ల శ్యామ్ గౌడ్,జెడ్పిటిసి సభ్యురాలు గోలి ప్రణీత పింగల్ రెడ్డి,ఎంపీటీసీ సభ్యులు గోలి నరేందర్ రెడ్డి,పిఎసిఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారు ఆగమయ్య గౌడ్,వాకిటి అనంత రెడ్డి,సంధిగారి బసవయ్య,గడ్డం బాల్ రెడ్డి,పంజాల వెంకటేష్ గౌడ్,కాసుల ఆంజనేయులు గౌడ్,మల్లగారి శ్రీనివాస్,దండెం ప్రభాకర్,బింగి శ్రీనివాస్,రాజేందర్ నాయక్, సతీష్ నాయక్, స్వామిరెడ్డి,మరియు తదితరులు పాల్గొన్నారు ..



## జానారెడ్డిని కలిసిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

దామరచర్ల మండలం.ఏప్రిల్ 4.(జనసముద్రం న్యూస్):నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి గెలుపును కాంక్షిస్తూ నాగార్జునసాగర్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సి ఎల్ పి నేత కుందూరు జానారెడ్డిని వారి నివాసంలో దామరచర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించారు,ఇట్టి సందర్భంగా కుందూరు జానారెడ్డి మాట్లాడుతూ దామరచర్ల గ్రామంలో కరువు కాలంలో ప్రజలకు ట్యాంకర్ల ద్వారా ఉచితంగా నీటిని అందిస్తున్నందుకు గాను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘని షాహిద్ వారి సేవలు అభినందనీయం అన్నారు,అనంతరం రఘువీర్ రెడ్డి గెలుపునకు మండలంలోని నాయకులు కార్యకర్తలు ఏకతాటిపై నడిచి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అన్నారు,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పగిడి జీడయ్య యాదవ్,కాంగ్రెస్ పార్టీ జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్ మొహమ్మద్ సద్దాం,యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు సందాల శంభయ్య,దామరచర్ల మండల కాంగ్రెస్ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ సయ్యద్ ఖాదర్,కె శ్రీనివాస్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ జిల్లాకు “స్పెషల్ ఆఫీసర్” గా “ఆర్.వి. కర్ణన్” ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ



జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 4 ఏప్రిల్ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పలువురు ఐఏఎస్ ఆఫీసర్ లను “స్పెషల్ అబ్జర్వర్స్” (ప్రత్యేక పరిశీలకులు) గా నియమిస్తూ ఈమేరకు ప్రభుత్వం ఉత్తర్వు 566 జారీ చేసింది.వేసవి కాలం దృష్ట్యా అన్ని ప్రాంతాలలో త్రాగు నీరు అందుబాటులో ఉండే విధంగా చూడాలని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది.ప్రభుత్వ ఉత్తర్వులో భాగంగా కరీంనగర్ జిల్లాకు ఆర్.వి. కర్ణన్ (ఐ.ఏ.ఎస్) నియామకం కాబడినారు .సీనియర్ ఐఏఎస్ అధికారి అయిన ఆర్.వి.కర్ణన్ గతంలో కరీంనగర్ జిల్లా కలెక్టర్ గా విధులు నిర్వహించిన విషయం విధితమే.హుజురాబాద్ నియోజకవర్గం లో గల హుజురాబాద్, జమ్మికుంట, ఇల్లందకుంట, వీణవంక, కమలాపూర్ ప్రాంతాల ప్రజలకి ఆర్.వి. కర్ణన్ (మాజీ కలెక్టర్) సత్సంబంధాలు ఉన్నాయి.ప్రస్తుతం వేసవి దృష్ట్యా కరీంనగర్ రూరల్, అర్బన్ ప్రాంతాలలో “త్రాగు నీరు” (డ్రింకింగ్ వాటర్) సరఫరా చేసే విషయం పై “స్పెషల్ ఆఫీసర్” (మానిటర్ హోదా) లో “ఆర్.వి. కర్ణన్” కరీంనగర్ జిల్లా ప్రజలకు మరింత చేరువ కానున్నారు. ప్రత్యేక పరిశీలకులుగా రావడం తో కరీంనగర్ జిల్లాలోని అన్ని ప్రాంతాలలో, అన్ని వర్గాల ప్రజలలో ఆనందోత్సాహాలు మిన్నంటాయి.



## కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం లభిస్తుంది : గోడిశాల రామనాధం

### - అచ్చ నవీన్ కు దక్కిన గౌరవాన్ని స్వాగతించిన మండల అధ్యక్షుడు

పినపాక, మార్చి 4,జనసముద్రం న్యూస్. పినపాక మండలం, గోపాలరావ్ పేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువనేత అచ్చ నవీన్, కాంగ్రెస్ పార్టీకి చేసిన విస్తృత సేవలు గుర్తించి కాంగ్రెస్ పార్టీ సమూచిత స్థానం కల్పించింది. తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కో కన్వీనర్ గా నియమించి అరుదైన గౌరవం కల్పించింది. ఈ మేరకు జాతీయ కాంగ్రెస్ యువజన సోషల్ మీడియా అధ్యక్షులు మను జైన్ ఉత్తర్వులు జారీ చేసారు. కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పని చేసే ప్రతి కార్యకర్తకు సమచిత స్థానం దక్కుతుందని, తనకు ఇచ్చిన అవకాశాన్ని ఉపయోగించుకుని జీవితాంతం కాంగ్రెస్ పార్టీకి తన సేవలందిస్తానని అచ్చ నవీన్ తెలిపారు. ఈ సందర్భంగా పినపాక మండలం, బయ్యారం క్రాస్ రోడ్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అధ్యక్షులు రామనాధం ఆధ్వర్యంలో నవీన్ ను శాలువాతో సత్కరించి, పలువురు నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

# దశాబ్ద కాలంలో డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇవ్వలే

### మూడు నెలల్లో 30 వేల ఉద్యోగాలు కల్పించాము

### తుక్కుగూడ సభ ద్వారా దేశ దశ మారుతుంది... డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క





జనసముద్రం న్యూస్, మహేశ్వరం ప్రతినిధి ఏప్రిల్ 04:కేసిఆర్ దశాబ్ద కాలంలో పేదలకు ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంచలేదన్నారు.రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను చిత్తశు ద్ధితో అమలు చేస్తుందని డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క అన్నారు. గురువారం తుక్కుగూడ మున్సిపాలిటీ ఈ సిటిలోని తెలంగాణ జన జాతర సభ స్థలాన్ని పరిశీలించారు.అనంతరం ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ... రాష్ట్రంలో ఉన్న ప్రతి సమస్యను టీఎస్పీఎస్సీని ప్రక్షాళన చేపట్టమన్నారు.మూడు నెలల్లోనే 30 వేల ఉద్యోగాలను కల్పించామన్నారు.ప్రతి నియోజకవర్గంలో సంవత్సరానికి 3500 డబల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మిస్తామన్నారు.డ్వాక్రా మహిళా సంఘాల సభ్యులకు వడ్డీ లేని రుణాలను ఇస్తున్నామన్నారు. రాబోయే ఐదేళ్లలో లక్ష కోట్ల రూపాయలో వడ్డీ లేని రుణాలకు కేటాయిస్తామన్నారు.ఫోన్ ట్రైపింగ్ ద్వారా పౌరుల హక్కులను వ్యక్తిగత జీవితాలను బీఆర్ఎస్ పార్టీ నాయకులు భంగం కల్పించారన్నారు.జూన్ మాసంలో వచ్చిన వర్షాలను కేసీఆర్ ఒడిసి పట్టలేదు. అవసరం లేకున్నా గొప్పల కోసం నాగార్జున సాగర్ నీటిని కిందికి వదిలారు, నిర్మాణ లోపంతో కాళేశ్వరం లో గోదావరి నీటిని కిందికి వదలవలసి వచ్చింది కెసిఆర్ తప్పిదాల వల్ల రాష్ట్రం ఇబ్బంది పడుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఎంత చిత్తశుద్ధి, సంకల్పబలంతో ఇచ్చిన హామీలు అమలు చేస్తుందో తెలంగాణ మోడల్ గా తుక్కుగూడలో ఏఐసీసీ నాయకత్వం సందేశం ఇవ్వబోతోంది. ఇది గర్వకారణంగా భావిస్తున్నాం. తుక్కుగూడ సభనుంచే ఎఐ సిసి అధ్యక్షుడు ఖర్గే, సోనియా, రాహుల్, ప్రియాంక గాంధీ లు ఇచ్చిన 6 గ్యారంటీలను దేశమే ఆశ్చర్యపోయేలా అమలు చేస్తున్నాం. హామీల అమలులో ఒక్కరోజు ఆలస్యమైన ఆలస్యమే అని భావించి ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమల్లోకి తెచ్చాం, నిరుపేదల ఆరోగ్యం కోసం రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని 10 లక్షల పెంచుతూ నిర్ణయం తీసుకున్నాం.ఒక ఎకరం నుంచి మొదలుపెట్టి కేవలం మూడు నెలల్లోనే 64.75 లక్షల మంది రైతులకు రైతుబంధు మొత్తాన్ని వారి ఖాతాల్లో నమోదు చేశాం. మీలాగా 8 నెలలు తీసుకోలేదని లెక్కలు చెబితే బీఆర్ఎస్ నేతలు నోరు మూసుకున్నారు.రైతు బీమా కింద పదిహేను వందల కోట్ల ప్రీమియం ప్రభుత్వమే చెల్లించింది అన్నారు.ప్రజాస్వామ్యం, హక్కుల పరిరక్షణ అంటే ఏమిటో ఈ దేశానికి జన గర్జన సభ ద్వారా చాటాలిన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చల్లా నర్సింహ రెడ్డి,కేఎల్ఆర్,దేప భాస్కర్ రెడ్డి ,పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలారా మేల్కొండి సమాచార హక్కు చట్టం గురించి తెలుసుకోండి

### ప్రజలు కోరితే...., ఏ ప్రభుత్వాదికారైన సమాచారం ఇవ్వాల్సిందే.

### రైతు సంక్షేమ సేవ సంఘం

### విభాగం ఆర్ టీ ఐ రాష్ట్ర అధ్యక్షులు కొర్ర కిషన్ నాయక్

### (ఎఫ్. డబ్ల్యు. ఓ.అర్. టి. ఐ)







జన సముద్రం దేవరకొండ ప్రతినిధి ఏప్రిల్ :412 అక్టోబర్ 2005 నుండి అమలులోనికి వచ్చిన సమాచార హక్కు చట్టం(ఆర్ టి ఐ),2005.సెక్షన్6(1)ప్రకారం :-సమాచారం కోరే హక్కు సెక్షన్6(2)ప్రకారం :-సమాచారం అడిగే హక్కు మనది.అది ‘మీకు ఎందుకు’అని అడిగే హక్కు అధికారులకు లేదు సెక్షన్ 4(1)ప్రకారం :-నెలవారీ జీతభత్యాలను సైతం అధికారులు ప్రజలకు తెలపల్సిందే .సెక్షన్22(1) ప్రకార -దరఖాస్తును స్విక రించేందుకు తిం ˇస్కరించిన.. తప్పుడు, అసంపూర్తి, తప్పుదోవ పట్టించే సమాచారంఇచ్చి నాఅధికారులకు 25,000/-జరిమానా విధించబడును.సెక్షన్ 6(3)ప్రకారం :-వారిది కానీ సమాచారాన్ని మరో కార్యాలయానికి పంపవలసిన భాద్యత అధికారులదే.¯ ఎక్షన్2(జె()ప్రకారం :-ప్రజలందరూ ప్రభుత్వ రికార్డులను తనిఖీ చేయవచ్చు.సెక్షన్ 7(1)ప్రకారం :-30రోజుల లోపు సమాచారంఇవ్వాల్సిందే. వ్యక్తి జీవితానికి, స్వేచ్ఛకు సంబంధించినదైతే 48 గంటల లోపే ఇవ్వాలి.సెక్షన్ 7(6)ప్రకారం :-30రోజులు దాటాక వచ్చే సమాచారం ఉచితం.సెక్షన్19(8)బి )ప్రకారం :-దరఖాస్తుదారునికి నష్టపరిహారం వస్తుంది.సెక్షన్ 8(3)ప్రకారం :-గడిచిన ఎన్ని సంవత్సరాల సమాచారం అయినా.. కొరవచ్చు.సెక్షన్4(4)ప్రకారం :-మాతృభాష తెలుగులో సమాచారం ఇవ్వాల్సిందే.సెక్షన్18(3)ప్రకారం :-అధికారులే. కమీషన్ ఎదుట స్వయంగా (తప్పనిసరిగా) హాజరుకావలి.సెక్షన్ 2(జె ప్రకారం ప్రతి పేజీనీ అధికారులు ధ్రువీకరించి ఇవ్వాలి. నాదేశం.నాహక్కు.ఏదేని సమాచారం కావాలన్న సబందిత అధికారులను కలసి సమాచారం పొందవచ్చు అని రాష్ట్ర అధ్యక్షులు కొర్ర కిషన్ నాయక్ తెలిపారు

# ఎస్. ఏ -2 పరీక్షలు వాయిదా...ప్రకటించిన తెలంగాణ విద్యాశాఖ





జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 4 ఏప్రిల్తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదివే విద్యార్థులకు 1వ తరగతి నుంచి 9వ తరగతి వరకు నిర్వహించే ఎస్. ఏ- 2 పరీక్షలకు సంబంధించి ప్రభుత్వం కీలక అప్డేట్ ఇచ్చింది.ఈ పరీక్షలను ఏప్రిల్ 15వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు విద్యాశాఖ అధికారులు ప్రకటించారు.ఏప్రిల్ 15 నుండి 22వ తేదీ వరకు ఎస్ ఏ- 2 పరీక్షలను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.23వ తేదీన ఫలితాలు ప్రకటించి విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించనున్నారు.అనంతరం స్కూళ్ళ కు వేసవి సెలవులు ప్రకటించనున్నారు.ఒకటవ తరగతి నుండి ఏడవ తరగతి వరకు ఉదయం 9 గంటల నుండి 11:30 వరకు పరీక్షలు నిర్వహించనున్నారు.ఎనిమిదవ తరగతి కి ఉదయం 9 గంటల నుండి 11: 45 గంటల వరకు, 9వ తరగతి కి ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించనున్నట్లు అధికారులు పేర్కొన్నారు.ఎస్. ఏ-2 పరీక్షల వాయిదా ను డీఈవో లు, స్కూళ్ళ ప్రిన్సిపల్స్, విద్యార్థులు గమనించాలని అధికారులు సూచించారు.



## పొన్నం సుడిగాలి పర్యటన

జన సముద్రం న్యూస్ చిగురుమామిడి ఏప్రిల్ 4:చిగురుమామిడి మండలం నవాబ్ పేట గ్రామం లో మంత్రి పొన్నం ప్రభాకర్ మార్నింగ్ వాక్ లో బాగంగా గ్రామ అధ్యక్షుడు ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి ఇంట్లో అల్పాహారం చేశారు..గ్రామ సమాచారం,గ్రామ అభివృద్ధి గురించి చర్చించారు..కార్యక్రమం లో నరేందర్ సింగ్,రవీందర్ రెడ్డి, బోయిని వేణుగోపాల్, బోయినీ వంశీ,మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు...



## రవాణా వాహనాలను ఏర్పాటు చేసుకోవాలి:రెవెన్యూ అడిషనల్ కలెక్టర్

యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్.04,భువనగిరి నియోజకవర్గం ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్లో యాసంగి 2023-24 దాన్యం కొనుగోల్లు రవాణా కొనసాగుతున్న తీరుపై రెవెన్యూ అదనపు కలెక్టర్ బెన్ షాలోమ్ జిల్లా రవాణా కాంట్రాక్టర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు.సీజన్ ప్రారంభమైనందున రవాణా కాంట్రాక్టర్లు కొనుగోలు కేంద్రాలకు సరిపడు గోనె సంచులను ముందస్తుగానే చేరవేయాలన్నారు.ధాన్యం రవాణాకు ఎలాంటి అంతరాయం కలగకుండా రవాణా వాహనాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు.



## బీబీనగర్ మండల మాజీ సర్పంచుల పోరం అధ్యక్షులు మంచాల రవికుమార్ జన్మదిన వేడుకలో పాల్గొన్న బొక్క జైపాల్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్.04,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు మంచాల రవి కుమార్ జన్మదినం సందర్భంగా బీబీనగర్ మండల మాజీ రైతుబంధు సమితి కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి రవికుమార్ కి ఘనంగా శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ బద్ధం శేఖర్ రెడ్డి,జిల్లా బీఆర్ఎస్వి ప్రధాన కార్యదర్శి జక్కి నగేష్,నాయకులు కొలను దేవేందర్ రెడ్డి,కాసుల సత్యనారాయణ గౌడ్,దొంతి రెడ్డి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా అంబటి తరుణ్ రెడ్డి నియామకం



యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్.04,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ బీబీనగర్:– తెలంగాణలో భారతీయ జనతా యువమోర్చా (బీజేవైఎం)కి కీలక పరిణామంగా యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం బట్టుగూడెం గ్రామానికి చెందిన అంబటి తరుణ్ రెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమితులయ్యారు. ముఖ్యంగా, యునైటెడ్ నల్గొండ జిల్లా నుండి నియమించబడిన ఏకైక వ్యక్తి,అతని నియామకం మరింత ముఖ్యమైనది.ఈ ప్రతిష్టాత్మక నియామకంపై అంబటి తరుణ్ రెడ్డి కృతజ్ఞతలు తెలుపుతూ,బిజెపి నాయకత్వంలోని పలువురు కీలక వ్యక్తులకు కృతజ్ఞతలు తెలిపారు. సహకరించిన బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు సెవెళ్ల మహేందర్, బీజేవైఎం జాతీయ కోశాధికారి పీఎం సాయిప్రసాద్,యాదాద్రి బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు పీవీ శ్యామ్ సుందర్ రావు,తెలంగాణ రాష్ట్ర బీజేపీ ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు,యాదాద్రి భువనగిరి జిల్లా బీజేపీ అధ్యక్షుడు పాశం భాస్కర్‌లకు ఆయన అభినందనలు తెలిపారు. .



## పోలీస్ పహారా లో నీటి తరలింపు

### శానంపూడి సైదిరెడ్డి

జన సముద్రం న్యూస్ మునగాల ప్రతినిధి ఏప్రిల్ 4 నాగార్జునసాగర్ ఎడమ కాలువ ద్వారా సూర్యాపేట జిల్లా నుండి తాగునీటిని ఖమ్మం జిల్లా కు తరలించడం సరైన పద్ధతి కాదాని బిజెపి పార్లమెంటు అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి అన్నారు.మండల పరిధిలోని నాగార్జునసాగర్ ఎడమ కాలువ వద్ద పార్టీ శ్రేణులతో కలిసి సాగర్ లెఫ్ట్ కెనాల్ కాలువను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో నీటితో చెరువులు, కుంటలు నింపకుండా తరలించడం సరైన పద్ధతి కాదని అన్నారు.ఎండిన పంట పొలాలకు ఇరవై ఐదు వెయ్యిలు నష్టపరిహారం చెల్లించాలని కోరారు.ఇప్పటికైన సాగర్ నీటి ద్వారా చెరువులు కుంటలు నింపాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు భాగ్యరెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు కృష్ణయ్య, సత్యనారాయణ, నూనె సులోచన, మల్లెబోయిన అంజి యాదవ్, మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు భద్రంరాజు కృష్ణ ప్రసాద్, దున్న సతీష్,మధు,నూకపంగు గుర్వయ్య,కోటి, పలువురు పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన తాజ మాజీ సర్పంచ్ మల్లేశం

యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్.04,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ వలిగొండ మండలం నాతాల్లగూడెం గ్రామ శివారులో ఐకెపి వరిధాన్య కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. రైతులు ఎవరు కూడా ధాన్యాన్ని దళారులకు అమ్ముకోవద్దని గ్రామ తాజ మాజీ సర్పంచ్ మల్లేశం విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వం సరైన మద్దతు ధరతో ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారి శిల్ప,పంచాయితీ కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి,రైతులు పాల్గొన్నారు.

## వి. ఎస్ .ఆర్ .డిగ్రీ కళాశాలలో ప్రాంగణ నియామకాలు

హుజురాబాద్ రూరల్ బీ, జన సముద్రం న్యూస్ మార్చి 4,: వి .ఎస్ .ఆర్ డిగ్రీ కళాశాలలో గురువారం ప్రాంగణ నియామకాలు నిర్వహించగా సోనీ ఎంటర్ప్రైజెస్ కంపెనీ హైదరాబాద్ బ్రాంచ్ కి40 మంది విద్యార్థులు ఎంపికైనట్లు వి .ఎస్ .ఆర్ .డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి .వి. ఎన్. హనుమకుమార్, ప్రాంగణ నియామకాల అధికారి తాళ్లపల్లి అజయ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సోనీ ఎంటర్ప్రైజెస్ కంపెనీ యాజమాన్యం రణధీర్, రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

## సెయింట్ ఐజాక్ అడ్వెంట్ హై స్కూల్ లో నిర్వహించిన దవాత్ ఏ ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

**రంజాన్ మాసం పర్వదినం ను పురస్కరించుకుని మాదాపూర్ డివిజన్ పరిధిలోని ఆదిత్య నగర్ లో గల సెయింట్ ఐజాక్ అడ్వెంట్ హై స్కూల్ ప్రాంగణంలో నిర్వహించిన దవాత్ ఏ ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ**





శేరిలింగంపల్లి మాదాపూర్ డివిజన్ ఏప్రిల్ 04 జనసముద్రం న్యూస్ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ రంజాన్ మాసం చాలా పవిత్రమైనది అని, రంజాన్ మాసం సందర్భంగా నిష్ఠతో పాటించే ఉపవాస దీక్షలు, దెట్కవ ప్రార్థనలతో సామరస్యం, శాంతి సౌభ్రాతృత్వం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. రంజాన్ పర్వదినం ను పురస్కరించుకుని ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇవ్వడం చాలా అభినదించదగ్గ విషయం అని అదేవిధంగా తెలంగాణకు ప్రత్యేకమైన "గంగా జమునా తెహజీబ్" మరింతగా పరిఢవిల్లాలని, రంజాన్ పండుగ ప్రజా జీవితాల్లో సుఖ సంతోషాలను అందించాలని ఎమ్మెల్యే గాంధీ అభిలషించారు. రంజాన్ మాసం ఉపవాసం తో మంచి తనం ,సంస్కారం అలవడుతుందని ,మతసామరస్యానికి ప్రతీక ,అందరూ కల్సి ఉండాలని , గత ప్రభుత్వం హయాంలో ముస్లింల సంక్షేమానికి అనేక పథకాలు ప్రవేశపెట్టడం జరిగినది అని ,మానిఫెస్టోలో లేని అంశాలను కూడా ప్రవేశపెట్టినది అని ముస్లిం ల సంక్షేమానికి గౌరవ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ అనేక పథకాలు ప్రవేశపెట్టారని,ముస్లిం ప్రజానీకానికి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ అండగా ఉన్నారని ముస్లింల అభివృద్ధికి కృషి చేస్తున్నారని ,షాదిముబారక్ పథకం ద్వారా ప్రతి పేదింటి ముస్లిం ఆడపిల్లకు 1,00,116 రూపాయలు ఇవ్వడం జరుగుతుందని .మైనారిటీ గురుకుల స్కూల్స్ ను ప్రారంభించడం జరిగినది . మైనారిటీ ల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్ద పీట వేసింది అని ఎమ్మెల్యే గాంధీ చెప్పడం జరిగినది,పేద ముస్లిం కుటుంబాలకు పండుగ రోజున వెలితి లేకుండా, వారికీ ఎటువంటి లోటులేకుండా పండుగను సంతోషకరంగా జరుపుకోవాలని చెప్పడం జరిగినది. రంజాన్ పండుగను ఘనంగా నిర్వహించేందుకు మసీదులకు ఈదుగలకు అభివృద్ధి మరమ్మతులకు నిధులు కేటాయించడం, పండుగ సందర్భంగా పేదలకు దుస్తులు పంపిణీ చేయనున్నట్లు అదేవిధంగా కుల మతం జాతి భేదం లేకుండా తెలంగాణ జాతి అంతా ఒకటే అని , ఆ దేవుడి కరుణకటాక్షాలు పొందేందుకు దేవుడి కృపకు దగ్గర కాగలమనేది ప్రతి ముస్లిం సోదరుల ప్రగాఢ విశ్వాసము అందుకే ఎంతో భక్తి శ్రద్ధలతో రంజాన్ నెల మాసాన్ని పురస్కరించుకుని నియమ నిబంధనలు పాటించి ఉపవాస కఠోర దీక్షతో ప్రార్థనలు చేస్తారు. ఈ విధమైన ఆధ్యాత్మిక దైవ ప్రార్థనలతో శాంతి, సోదరభావం, సౌభ్రాతృత్వానికి రంజాన్ ప్రతీక అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో సెయింట్ ఐజాక్ అడ్వెంట్ హై స్కూల్ చైర్మన్ కమర్ జహన్, మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, ఆదిత్య నగర్ అసోసియేషన్ అధ్యక్షులు మహ్మద్ ఖాసీం, బీఆర్ఎస్ పార్టీ నాయకులు సాంబశివరావు, ప్రవీణ్, లియకత్, బాబు మియా, ఎండీ గౌస్, మహ్మద్ అమీర్, సలీమ్ ,కాజా, ఇమ్రాన్ ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## వేలంపాటకు వేళాయె దేవాలయ ఎండోమెంట్ అధికారి భిక్షమాచారి

మహబూబాబాద్ జిల్లా కొత్తగూడెం మండల్ ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 4 గుంజేడు ముసలమ్మ దేవస్థానం వద్ద 2024-25 సంవత్సరానికి వివిధ సరుకులు అమ్ముకునేందుకు వేలంపాట నిర్వహించనున్నట్లు ఎండోమెంట్ అధికారి భిక్షమాచారి అన్నారు.గురువారం గుంజేడు ముసులమ్మ ఆలయంలో ఓ ప్రకటనలో భిక్షమాచారి మాట్లాడుతూ టెండర్ వేలం పాట ఈ నెల 10వ తేదిన చేపడుతున్నట్లు తెలిపారు. దేవాదాయ శాఖ అధికారులు నిర్ణయించిన తల నీలాలు సేకరించుకునే హక్కు, కొబ్బరికాయలు, పసుపు కుంకుమ విక్రయించే హక్కు, ధాన్యం, పత్తి సేకరించే హక్కు, పూజ సామగ్రి, ఫోటోలు విక్రయించే హక్కుకు సంబంధించి బహిరంగ వేలం పాటను నిర్వహించనున్నారు. వేలం పాటలో పాల్గొనే వారు ఈ నెల 8వ తేదీ ఉదయం 11గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు దేవస్థానం వద్ద రూ.500 చెల్లించి టెండర్ రసీదు పొందాలన్నారు. ఈ నెల 10వ తేదీ బుధువారం ఉదయం 11గంటల నుండి 12గంటల వరకు దేవస్థానం వద్ద సీల్ వేసిన బాక్స్ ద్వారా షెడ్యూల్ స్వీకరించనున్నట్లు తెలిపారు. అదేరోజు మధ్యాహ్నం 12:10 నుంచి వేలం పాట నిర్వహిస్తామన్నారు.



## రాజ్యాంగ రక్షణ యాత్ర రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 4 మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు గుర్రల లింగయ్య గారి ఆధ్వర్యంలో 35 మందితో కలిసి మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ నేతృత్వంలో జాతీయ మాల మహానాడు – రాష్ట్ర కమిటీ ద్వారా 2024 ఏప్రిల్ 2 వ తేది నుండి 8 వ తేది వరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన రాజ్యాంగ రక్షణ యాత్ర లో భాగంగా యాత్ర ఈ రోజు మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి చేరుకున్న సందర్భంగా నెహ్రూ సెంటర్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఇట్టి కార్యక్రమానికి వివిధ ప్రజాసంఘాల ప్రతినిధులు గుగ్గిల పీరయ్య( ఎమ్మార్పీఎస్ ), దొడ్డ రాముర్తి ( కె.వి.పి.ఎస్) మద్దతు పలికారు. 400 సీట్లు ఇస్తే రాజ్యాంగాన్ని మారుస్తామన్నా పార్టీలను మరియు రాజ్యాంగాన్ని మార్చి మనువాదంతో పాలించాలని చూసే పార్టీలను ఓడించి రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి ఈ యాత్ర ముఖ్య రాజ్యాంగాన్ని రాజ్యాంగ పీఠిక ను మార్చాలని చూస్తున్న వారి పిటలనే లేకుండా చేస్తాం





## ఓటింగ్ శాతం పెంచుటకు ప్రత్యేక స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలి


మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 4 85 సంవత్సరాలు పైబడిన వారు, 40 శాతం ఉన్న దివ్యాంగులు హెూమ్ ఓటింగ్ కి దరఖాస్తు చేసుకోవాలిజిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్గురువారం నాడు, కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో స్వీఫ్ యాక్టివిటీస్ కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించారు,ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ జిల్లాలో ఓటింగ్ శాతం పెంచుటకు భారత ఎన్నికల సంఘం సూచనల మేరకు స్వీప్ యాక్టివిటీస్ కమిటీ ద్వారా జిల్లాలోని ఇంటర్మీడియట్, డిగ్రీ, ఇంజనీరింగ్, ఫార్మసీ తదితర విద్యాసంస్థలలో ప్రత్యేక ఓటర్ అవేర్నెస్ కార్యక్రమాలు ,సభలు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహించాలన్నారు.ఓటింగ్ శాతం తక్కువగా ఉన్న ప్రాంతాలను గుర్తించి వారికి అర్థమయ్యే రీతిలో ఓటు నమోదు, ఓటు వినియోగం పై అవగాహన కల్పించాలని, ప్రధాన కూడల్లో హెూర్డింగ్స్, ఫ్లెక్సీలు, ప్రచార రథాలు, స్వయం సహాయక బృందాలతో సమావేశాలు, సెల్ఫీ పాయింట్స్, స్థానిక కళాకారులచే ప్రదర్శనలు, నిర్వహించాలని ఆదేశించారు.అనంతరం ప్రధాన సమావేశ మందిరంలో దివ్యాంగులు వయో వృద్ధులు, సీనియర్ సిటిజన్స్ 85 సంవత్సరాలు పైబడిన తదితరులతో కలెక్టర్ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి హెూం ఓటింగ్ కోసం మండల తహసిల్దార్ కార్యాలయాలు, ఎన్నికల విభాగం సిబ్బంది, మండల అభివృద్ధి అధికారుల కార్యాలయాలలో ఫామ్ 12 డి, లభిస్తుందని దాని ద్వారా హెూమ్ ఓటింగ్ కోసం దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు.అట్టి దరఖాస్తులను పరిశీలించి ఇంటి వద్దకే పోలింగ్ సిబ్బంది వచ్చి మీ ఓటు వేయుటకు ఏర్పాట్లు చేస్తారని తెలిపారు. కావున జిల్లాలోని అర్హులందరూ దరఖాస్తు చేసుకోవాలన్నారు,ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఉప ఎన్నికల అధికారి డేవిడ్, స్వీప్ నోడల్ అధికారి జి. మారియన్న, ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ ఎస్ .శ్రీధర్, ఎన్ వై కే కోఆర్డినేటర్ చింతల అన్వేష్, ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ పవన్ కుమార్ డి పి ఆర్ ఓ రాజేంద్రప్రసాద్, పురుషోత్తం, జిల్లా వెల్ఫేర్ అధికారిని వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



## ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ గారు



జన సముద్రం దేవరకొండ ప్రతినిధి ఏప్రిల్: 4దేవరకొండ పట్టణంలోని డిండి చౌరస్తా వద్ద ఈద్గా మక్కా మసీదు కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొని,ముస్లిం సోదరులకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేసిన దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ మరియు మాజీ మంత్రి వర్యులు జానా రెడ్డి మరియు నల్గొండ ఎన్నికల పార్లమెంట్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్ ,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ , ముస్లిం సోదరులు మరియు తదితరులు పాల్గొన్నారు.



## భువనగిరిలో అర్ధరాత్రి ద్విచక్ర వాహనాల చోరీ

భువనగిరి జిల్లా ఏప్రిల్.04,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ భువనగిరిలో బుధవారం అర్ధరాత్రి చోరీ జరిగింది.ఇళ్ళ ముందు పార్కింగ్ చేసిన రెండు ద్విచక్ర వాహనాలను గుర్తుతెలియని దుండగులు ఎత్తుకెళ్లారు.ఘటన దృశ్యాలు సీసీ కెమెరాలలో నమోదయ్యాయి.బాధితులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం





## మొగిలి వారి వివాహ కార్యక్రమం లో పాల్గొన్న జూలకంటి

జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 4, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, వెల్దుర్తి మండలం.నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల ఉమ్మడి యంఎల్ఏ అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి మండలంలోని యర్రబాలెం గ్రామంలో వేంచేసి యున్న శ్రీ హరిహర బాలనాగేంద్ర స్వామి వారి దేవస్థానంలో బుధవారం రాత్రి జరిగిన మొగిలి వారి వివాహ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. బ్రహ్మారెడ్డి వస్తున్న నేపథ్యంలో యర్రబాలెం, పట్లవీడు గ్రామాల టీడీపీ నాయకులు, కార్యకర్తలు, యువకులు పెద్ద ఎత్తున బాణసంచా కాలుస్తూ ఆయనకు అపూర్వ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కుర్రి శివారెడ్డి, కారంపూడి టీడీపీ నాయకుడు చప్పిడి రాము , యర్రబాలెం టీడీపీ నాయకులు నాదెండ్ల బ్రహ్మయ్య,రాయంకుల కృష్ణ,నలబోతుల రవి,రాయంకుల వెంకట్రావు,రాయంకుల కోటేశ్వరరావు (హెచ్ పీ గ్యాస్), జనసేన పార్టీ మండల అధ్యక్షుడు గంధం మల్లయ్య , మొగిలి సుబ్బయ్య, బాలయ్య, మొగిలి శీను,రాయంకుల చిన్న వెంకట్రావు,అలవాల శ్రీను,అలవాల రామారావు మరియు పట్లవీడు టీడీపీ నాయకులు బోయిన చిన్న లింగయ్య, ఈశ్వర రెడ్డి,బీరవల్లి రామిరెడ్డి,జి.లింగారావు , అంకమ్మ రావు, టిడిపి, జనసేన కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## 15 ముస్లిం కుటుంబాలు టీడీపీ పార్టీ లోకి చేరిక

జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 4, పల్నాడు జిల్లా,మాచర్ల నియోజకవర్గం, మాచర్ల టౌన్ పట్టణంలోని 28వ వార్డుకు చెందిన 15 ముస్లిం కుటుంబాల వారు తెలుగుదేశం పార్టీలోకి చేరడం జరిగింది. వారికి టీడీపీ, జనసేన బీజేపీ పార్టీల ఉమ్మడి యంఎల్ఏ అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## ఏలూరు అసెంబ్లీ, పార్లమెంట్ నియోజకవర్గాల ఎన్నికల రిసెప్షన్ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్

జన సముద్రం న్యూస్. ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ మార్చి 4.ఏలూరు, ఏప్రిల్, 4: సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఏలూరు అసెంబ్లీ, పార్లమెంటు నియోజక వర్గాల ఎన్నికల నిర్వహణ ముందస్తు ఏర్పాటుల్లో భాగంగా గురువారం ఏలూరులోని కోటదిబ్బ ప్రభుత్వ జూనియర్ కాలేజిలో ఏర్పాటు చేస్తున్న ఎన్నికల పోలింగ్ సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్నవెంకటేష్ పరిశీలించారు. ఈ పరిశీలనలో భాగంగా ఎన్నికల సామాగ్రిని పంపిణీకి అవసరమైన స్టాల్స్ ను, బస్సు రూట్లను, ఎన్నికల సిబ్బందికి ఫుడ్ కోర్టును, ఈవిఎంల ను భద్రపరచు స్ట్రాంగ్ రూమ్ లను వాహనాల పార్కింగ్ తదితర ఏర్పాట్లకు సంబంధించి ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఎం. ముక్కంటి, ఏలూరు నగరపాలక సంస్థ కమీషనరు ఎస్. వెంకటకృష్ణ, ఏలూరు డిఎస్పీ శ్రీనివాసరావు, దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ఎన్నికల సిబ్బందికి ఎన్నికల పోలింగ్ మెటీరియల్ పంపిణీలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ముందునుంచే పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కళాశాల ఆవరణం అంతా పరిశుభ్రం చేయించి, లెవెలింగ్ పనులు చేపట్టాలన్నారు, తరగతి గదుల్లోవున్న సామాగ్రిని వేరే చోటికి తరలించి గదులను సిద్దంగా ఉంచాలని, విద్యుత్, త్రాగునీరు, బ్యారికేడ్స్, షామియానాలు, ట్రాఫిక్ నియంత్రణ ఏర్పాట్లలో సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకొని పనులు ప్రారంభించాలని ఏలూరు నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి యం.ముక్కంటి, నగరపాలక సంస్థ మున్సిపల్ కమీషనర్ ఎస్.వెంకటకృష్ణ లను జిల్లాకలెక్టర్ ఆదేశించారు. ఈ పరిశీలనలో ఇంటర్మీడియేట్ డిఇసి బి. ప్రభాకరరావు, తాహసిల్దార్ వి.మురార్జీ,మండల సర్వేయర్,ఇతర కార్యాలయ సిబ్బంది, మున్సిపల్ అధికారులు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## రెడ్డి గణపవరం గ్రామంలో కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్న ఉమ్మడి అభ్యర్థి చెర్రీ బాలరాజు

జనసముద్రం న్యూస్ పోలవరం ప్రతినిధి 4-4-2024 ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గం జనసేన టిడిపి బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థి చెర్రీ బాలరాజు ఈ రోజు బుట్టాయిగూడెం మండలం ప్రచారం భాగంగా రెడ్డి గణపవరం లోని శ్రీ కనకదుర్గమ్మ తల్లి ఆలయాన్ని దర్శించుకుని ప్రచారం మొదలు పెట్టడం జరిగింది... ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి కారటం సాయి జిల్లా కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్ పోలవరం నియోజవర్గం మండల స్థానిక జనసైనికులు తెలుగుదేశం నాయకులు మరియు బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 9వ రోజు ఎమ్మెల్యే కొడాలి నాని ఎన్నికల ప్రచారం

**-23వ వార్డు సత్యనారాయణపురంలో నిర్వహించిన గడపగడపకు ప్రచారంలో..... ఎమ్మెల్యే నానికు ఆశీర్వచనాలు అందజేసిన ప్రజలు**

**-ప్రజలు నేను ముఖాముఖిగా మాట్లాడుకుంటుంటే... నన్నేదో నిలదీశారంటూ ఈ పకోడీ మీడియా హడావుడి**

**-నన్ను అల్లరి చేయడానికి ఏమీ లేక..... ఫాల్స్ న్యూస్ ప్రచారం చేస్తున్నారు**

**-తన చీప్ పబ్లిసిటీ కోసం రాష్ట్రంలోని పేదవర్గాల ఆత్మగౌరవాన్ని చంద్రబాబు రోడ్డు పాలు చేశాడు**



జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. ఏప్రిల్.04.గుడివాడ పట్టణంలో ఎమ్మెల్యే కొడాలి ఎన్నికల ప్రచారం 9వ రోజుకు చేరుకుంది . 23వ వార్డు సత్యనారాయణపురంలో ఎమ్మెల్యే కొడాలి నాని నిర్వహించిన గడపగడపకు ప్రచారంలో, వీధి వీధినా ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకు వచ్చిన ఎమ్మెల్యే కొడాలినానికు వార్డు ఇన్చార్జ్ జిల్లా రఘు ఆధ్వర్యంలో వైఎస్ఆర్సిపి శ్రేణులు , ప్రజానీకం గజమాలలతో ఘన స్వాగతం పలికారు. ప్రజలకు అభివాదాలు చేస్తూ ప్రచారాన్ని నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కొడాలి నానికు, వీధి వీధినా మంగళ హారతులతో మహిళా సోదరీమణులు స్వాగతం పలుకగా, వార్డు పెద్దలు ఆశీర్వచనాలు అందజేశారు. వార్డులోని దేవాలయాల్లో ఎమ్మెల్యే కొడాలి నాని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించగా, వేద పండితులు వేద ఆశీర్వచనాలు అందజేశారు.వివిధ వర్గాల ప్రజానీకంతో మమేకమవుతు ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే నానీకు పూల వర్షాలు..గజమాలలతో స్థానికులు తమ అభిమానాన్ని చాటుకుంటున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొడాలి నాని మాట్లాడుతూ దుర్మార్గుడైన చంద్రబాబు నక్కజిత్తుల ఆలోచనలతోనే...... వాలంటీర్లు పింఛన్లు ఇవ్వలేకపోతున్నారన్నారు. రాజకీయ నిరుద్యోగులు అందరూ కలిసి దొంగ కూటములు కట్టారని... అయినా సీఎం జగన్ కు ప్రజల ఆశీస్సులు మెండుగా ఉన్నాయని కొడాలి నాని అన్నారు.రాష్ట్రంలోని ప్రతి ఒక్కరు సీఎం జగన్ ను సోదరుడుగా.... కుమారుడిగా.....కుటుంబ సభ్యుడిగా భావించి ఓటు వేస్తామని ప్రజలు చెబుతున్నారన్నారు .స్వతంత్రం వచ్చిన తర్వాత తమను ఇంత మంచిగా చూసిన నాయకుడు మరొకరు లేరని పేద వర్గాలు భావిస్తున్నాయని కొడాలి నాని పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబం ఏదో రూపంలో ప్రభుత్వం నుండి సాయం పొందుతున్నారు.రాజకీయ నాయకులు చెప్పేది నమ్మం.... వినమంటూ సీఎం జగన్ కు మద్దతుగా ఓటు వేసేందుకు తామంతా సిద్ధంగా ఉన్నామని ప్రజలే చెబుతున్నారని కొడాలి నాని అన్నారు.సీఎం జగన్ ను రాష్ట్రంలోని పేద ప్రజల గుండెల్లో పెట్టుకున్నారని... ఎవరెన్ని కుట్రలు పన్నిన సీఎం జగన్ ను రాష్ట్ర ప్రజలు రెండోసారి సీఎం గా చేస్తారని కొడాలి నాని పునరుద్ఘాటించారు.ఎమ్మెల్యే కొడాలి నాని ఎన్నికల ప్రచారంలో పట్టణ వైసిపి అధ్యక్షుడు గొర్ల శ్రీను, మార్కెట్ యార్డ్ చైర్మన్ మట్టా నాగమణి జాన్ విక్టర్, జిల్లా యూత్ అధ్యక్షుడు మెరుగుమాల కాళీ, జిల్లా ఉపాధ్యక్షుడు మండలి హనుమంతరావు, సీనియర్ నాయకులు పాలేటి చంటి, దుక్కిపాటి శశి భూషణ్, జిల్లా అధికార ప్రతినిధి ఎంవి నారాయణరెడ్డి, జడ్పిటిసిలు గోళ్ళ రామకృష్ణ ,కందుల దుర్గా కుమారి,ఎంపీపీలు పెయ్యల ఆదాం,గద్దె పుష్పరాణి,కొడాలి సురేష్, వైస్ ఎంపీపీలు బొట్టు నాగలక్ష్మి,పూడి సుధాకర్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ చింతల భాస్కరరావు, మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ బాజీ,ఉపాధ్యక్షుడు అలిబెగ్,ఎస్సీ సెల్ అధ్యక్షుడు రేమల్లి నీలాకాంత్, బిసి సెల్ అధ్యక్షుడు నైనవరపు శేషు బాబు, పట్టణ యాదవ సంఘం అధ్యక్షుడు డోక్కు రాంబాబు, యువత రాష్ట్ర కార్యదర్శి అద్దేపల్లి పురుషోత్తం,ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేండా చంద్రాపాల్, వైయస్సార్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర నాయకులు తులిమిల్లి యషయ్య,వికలాంగుల విభాగ రీజినల్ కో ఆర్డినేటర్ దొండపాటి మదుకిరణ్, మహిళా విభాగ అధ్యక్షురాలు మాదాసు వెంకటలక్ష్మి, టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ నగుళ్ల సత్యనారాయణ,23వ వార్డు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా రఘు బాబు, మార్కెట్ డైరెక్టర్ జిల్లా సుధారాణి, కన్వీనర్ పొదిలి సత్యనారాయణ, అగస్త్యరాజు కృష్ణమోహన్, ఏబీఎన్ శాస్త్రి, సాల్ట్ బాబ్జి, ముత్యాల రాంబాబు, కొచ్చర్లకోట సత్యనారాయణ.నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంపటి సైమన్, చుండురి శేఖర్, అగస్త్యరాజు కృష్ణమోహన్, కొంకితల ఆంజనేయ ప్రసాద్,రమణ కుమార్, కృష్ణ కిషోర్ ,రావులకొల్లు సుబ్రమణ్యం, రావుల కొల్లు నాగమల్లేశ్వర రావు, తోటా శివాజీ,షేక్ సయ్యద్,కట్టా రాంబాబు, కే.రవీ ,వీరిశెట్టి నరసింహారావు, జోగా నాగేశ్వరరావు,వెంపల అప్పారావు,మండాది శ్రీను, పర్వతనేని ఆనంద్,అడపా పండు , పంచకర్ల వెంకట్, మహమ్మద్ ఖాసిం అబూ, అబ్దుల్ రజాక్,వడ్లాని సుధాకర్, జ్యోతుల శ్రీను,జ్యోతుల సత్యవేణి, మూడేడ్ల ఉమా,దారం నరసింహారావు, మోంద్రు వెంకటేశ్వరరావు, జోగా సూర్య ప్రకాష్,జోగా కిషోర్, సింగిరెడ్డి గాగారిన్, వంగపండు బ్రహ్మాజీ,లోయ వరాలు, మాదాసు వెంకటలక్ష్మి,లోయ రాజేష్,రిటైర్డ్ సిఐ పి.వెంకట్రావు, నల్లమోతు జగదీష్, స్టూడెంట్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు పవన్, కలపాలకిరణ్, గానుగుల ఆనందమురళి, చందరాల హరి రాంబాబు, తోట రాజేష్, గుదే రవి, మూడేడ్ల రామారావు,డాక్టర్ ఆర్కె, తోట సాయి, జ్యోతుల మణికంఠ,జూనియర్ జమదగ్ని,జిల్లా యూత్ కార్యదర్శి పాపిసెట్టి ప్రసాద్, నిరుడు ప్రసాద్,బొండాల శ్రీను, అసిలేటి అర్జునరావు, గంటా శ్రీను, ఘంటా సురేష్, కొత్తూరి లక్ష్మీనారాయణ,అల్లం రామ్మోహన్రావు, అడబాల అప్పారావు,దుడ్డు చిన్నా,గొల్ల సోమేశ్వరరావు, జహృద్దిన్, ఖాదర్ బేగ్, సత్తిరెడ్డి, గంటా చంద్రశేఖర్,రజాక్ భాష,పెద్ది రమణ,పిడుగు శ్రీను, చౌటపల్లి కళ్యాణ్, వినోద్, పొట్లూరి మురళి, మామిళ్ల ఎలీషా,%ఎజం% శ్యామ్ కుమార్, నండూరి ఉమా శంకర్,కలపాల నాగులు,గొకరకొండ హారినాద్,పుల్లేటికుర్తి కృష్ణ,దుగ్గిరాల శేషు,నల్లూరి శ్రీనివాసరావు, జాగా కిషోర్, తాళ్లూరి ప్రశాంత్,కొండపల్లి కుమార్ రెడ్డి,పప్పు యాదవ్, వంగపండు బ్రహ్మాజీ, తోటా నాగరాజు, కందుల నాగరాజు, కొండపల్లి చంద్రశేఖర్ రెడ్డి, పిల్లి బెనర్జీ, కొండపల్లి కుమార్ రెడ్డి,సర్దార్ బెగ్, కంచర్ల జగన్,రవి స్వీట్స్ మోహన్, కాకుల విష్ణు,ఎండి యాకూబ్, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ అబ్దుల్ రహీం, ఎండి సాలెహా,కొండపల్లి శ్రీనివాసరెడ్డి, క్రేన్ బాబి,కంచర్ల జగన్, దేవరపల్లి కోటి, లోయ కన్నా,యార్లగడ్డ సత్యభుషన్, కోటప్రోలు నాగు, కర్రే నాని, సాల్ట్ బాబ్జి,జొన్నలగడ్డ అజయ్,బెజ్జం సువర్ణ బాబు,పసలాది శేఖర్, దోమ రఘు,మచ్చా పద్మ, రేమల్లి దాస్ కుమార్,కుంభం నాగమణి,దారం కాంచన కుమారి, శేషం నిర్మల , కొండా నాగమయ్య,గిరి బాబాయ్ ,పాలడుగు రామ్ ప్రసాద్, పలు గ్రామాల ప్రజాప్రతినిధులు,గుడివాడ నియోజకవర్గ పరిధిలో గుడివాడ టౌన్, రూరల్, , గుడ్లవల్లేరు మండలాల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, విభాగాల నాయకులు, కొడాలి నాని అభిమానులు, పెద్ద సంఖ్యలో ప్రజానీకం పాల్గొన్నారు.

## గుడివాడ రూరల్ మండలంలో కూటమి పార్టీల అభ్యర్థి వెనిగండ్ల రాము పర్యటన

జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. ఏప్రిల్.04.పర్నాస, చిన్నవానిగూడెం గ్రామాల్లో బాబు ష్యురిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించిన రాము పర్నాస, చిన్నవాని గూడెం గ్రామాల సెంటర్ల వద్ద గజ మాలలతో రాముకు ఘన స్వాగతం పలికిన కూటమి పార్టీల నాయకులు, ప్రజలు.ప్రజలు,కూటమి పార్టీల శ్రేణులతో కలిసి గ్రామంలో ఇంటింటికి టిడిపి కార్యక్రమాన్ని చేపట్టిన రాము. ఇంటింటికి తిరుగుతూ ప్రజా సమస్యలు అడిగితెలుసుకుంటూ, సూపర్ సిక్స్ మేనిఫెస్టో అంశాలను ప్రజానీకానికి వివరిస్తున్న రాము.వీధి వీధినా మహిళా సోదరీమణులు మంగళహారతులతో రాముకు స్వాగతం పలుకగా, పూలమాలలు వేస్తూ తమ అభిమానాన్ని చాటుకుంటున్న గ్రామస్తులు. చిన్నవానిగూడెంలో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,విగ్రహానికి నివాళులర్పించిన రాము. పర్నాస గ్రామంలో అధ్వాన్నంగా ఉన్న ఫిల్టర్ బెడ్లు పరిశీలించిన రాము. దేవాలయాల్లో పూజలు, క్రైస్తవ ప్రార్థన మందిరాల్లో ప్రార్థనలు నిర్వహించిన రాము.వివిధ వర్గాల ప్రజానీకంతో మమేకమవుతూ, ఆత్మీయ పలకరింపుల మధ్య సాగిన రాము పర్యటన. గ్రామంలోని మరియమాత స్వరూపం వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన రాము. డప్పు వాయిద్యాల మధ్య, జయ జయ నినాదాలు చేస్తూ ఉత్సాహంగా పాల్గొన్న యువత.వెనిగండ్ల రాము పాయింట్స్ గుడివాడలో మార్పు ఎప్పుడో ఖాయం అయిపోయింది. నేల మీదకు వచ్చి ఓట్ల కోసం తిరుగుతున్న ఎమ్మెల్యేను, వీధి వీధినా ప్రజలు నిలదీస్తున్నారు. ఐదేళ్లుగా తమ సమస్యలను పట్టించుకోకుండా, ఓట్ల కోసం ఇప్పుడు వస్తావా అంటూ ప్రజలడుగుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా పిల్లిలా తప్పించుకు తిరుగుతున్నాడు. రానున్న రోజుల్లో ఎమ్మెల్యేను చొక్కా పట్టుకొని అడిగేంత ఆక్రోసంలో ప్రజలు ఉన్నారు. మంచి చేసే నాయకులను నెత్తిన పెట్టుకునే ప్రజలు, మోసం చేసే వారిని నిలదీయడం మంచి పరిణామం. తనకు రాజకీయాల కంటే ప్రజలకు మంచి చేయడమే ముఖ్యం.రాష్ట్ర భవిష్యత్తు, గుడివాడ అభివృద్ధి కోసమే నా కష్టమంతా. అధికార పార్టీ నేతల అహంకారం, ఎన్నికల ఫలితాలతో బద్దలవుతుంది. ప్రజలందరూ ఎంపీగా వల్లభనేని బాలశౌరి, ఎమ్మెల్యేగా నన్ను భారీ మెజార్టీలతో గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్న.రాము పర్యటనలో మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు ,మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మండల టిడిపి అధ్యక్షుడు వాసే మురళి, అర్బన్ బ్యాంక్ చైర్మన్ పిన్నమనేని బాబ్జి, కొడాలి రామరాజు,టిడిపి నాయకులు డాక్టర్ గోర్జి సత్యనారాయణ చల్లగుల్ల ఆదిత్య,పర్నాస టిడిపి నాయకులు పల్లపోతు బసవయ్య ,పట్టి మంజయ్య,గంట అక్కయ్య ,జానకీ రామయ్య,కట్టా



సుబ్రమణ్యం మేడపాటి చంటి, గుడివాడ నియోజకవర్గ టిడిపి నాయకులు చికటి శేషగిరిరావు,రేమల్లి రజినికాంత్, కంచనపల్లి సుబ్రమణ్యం,గండికోట గోపికృష్ణ,సూరపనేని రామకృష్ణ ,సొంటి నాగేశ్వరరావు ,అడుసుమిల్లి వెంకటరత్నం (బాబాయ్),గుడివాడ జోన్స్,వర్రీ నాగరాజు,అంగడాల శ్రీనివాసరావు ,పెద్దబోయిన వెంకటకృష్ణ ,కైలా రంజిత్ కుమార్ ,గొర్రెపత్తి సుబ్బారావు , జనసేన పార్టీ నాయకులు మజ్జి శ్రీనివాసరావు ,కొదమల గంగాధర్ ,శ్రీనివాసరావు,ఇమ్మిడిశెట్టి భాను,బుల్లా కింగ్,గడ్డం శ్రీనివాసరావు.గుడివాడ నియోజకవర్గ టిడిపి జనసేన ముఖ్య నాయకులు, తెలుగు మహిళ, తెలుగు యువత, టిఎన్ఎస్ఎఫ్, ఐ.టీడీపీ,టీడీపీ జనసేన అనుబంధ విభాగాల నేతలు,పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీరామ్ నగర్ లో సంకల్ప యాత్రను నిర్వహించిన ఉమ్మడి కూటమి అభ్యర్థి శ్రీ బడేటి చంటి గారు

జన సముద్రం న్యూస్ ఏలూరు టౌన్ రిపోర్టర్ ఏప్రిల్ 4రానున్న సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు చంద్రబాబుకు పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ టిడిపి, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి బడేటి చంటి పేర్కొన్నారు.. ఏలూరు 24,25 వ డివిజన్లో గురువారం నిర్వహించిన ప్రజా సంకల్పయాత్రలో ఆయన పాల్గొన్నారు.. ప్రతి ఇంటికి వెళ్ళి టిడిపి అధినేత చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు.. తన విజయానికి సహకరిస్తే ఏలూరు నగరంలో సమస్యలన్నింటినీ పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.. ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి ఏ అవసరం వచ్చినా తన స్థాయిలో తీర్చేందుకు కృషిచేస్తానని చెప్పారు.. అనంతరం బడేటి చంటి మాట్లాడుతూ ఏలూరు నగరంలో గతంలో టిడిపి హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప గడిచిన ఐదేళ్ళలో ఎమ్మెల్యే ఆళ్ళ నాని చేసిన అభివృద్ధేమీ లేదని ఆరోపించారు.. 24వ డివిజన్లో రోడ్లన్నీ దివంగత బడేటి బుజ్జి హయాంలోనే వేసినట్లు స్థానికులు తెలుపుతున్నారని, అంతేకాకుండా స్థానిక ప్రజల సమస్యలు పరిష్కరించే విషయంలో కూడా ఎమ్మెల్యే దారుణంగా విఫలమయ్యారని ఆయన ధ్వజమెత్తారు.. రానున్న ఎన్నికల్లో వైసిపి ఘోర ఓటమి పాలవుతుందని ముందే గుర్తించిన సైకో జగన్ పింఛన్ల పేరిట కొత్త డ్రామాకు తెరతీశారని మండిపడ్డారు.. రాష్ట్ర ఖజానా ఖాళీ చేసిన జగన్ పింఛన్లు పంపిణీ చేసేందుకు డబ్బులు లేక టిడిపి.పై దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు.. కూటమి అధికారంలోకి రాగానే ప్రతినెలా 1వ తేదీన లబ్దిదారులకు ఇళ్ళకు వచ్చి 4వేల రూపాయల పెన్షన్ సొమ్ము అందజేస్తామని ఆయన హామీ ఇచ్చారు.. తన తండ్రి చావుకు సంబంధించి పూర్తిస్థాయి బహిరంగ చర్చకు రావాలని డాక్టర్ సునీత విసిరిన సవాల్ను సీఎం జగన్ స్వీకరించి, వాస్తవాలను ప్రజలకు తెలియజేయాలని ఆయన డిమాండ్ చేశారు.. రాష్ట్రంలో ప్రజాకంటక పాలన సాగిస్తున్న జగన్కు తగిన బుద్ధి చెప్పేందుకు ప్రజలందరూ సిద్ధమయ్యారని, త్వరలో జరిగే ఎన్నికల్లో వైసిపి అభ్యర్థులకు డిపాజిట్లు కూడా దక్కవని ఆయన స్పష్టం చేశారు..ఈ కార్యక్రమం లో వివిధ హోదాల్లో ఉన్న తెలుగుదేశం పార్టీల నాయకులతో పాటు జనసేన పార్టీ నాయకులు



దోనేపూడి లోవరాజు,సరిది రాజేష్, బొత్స మధు,గౌరీ శంకర్, నూకల సాయి,జనసేన రవి, ఎట్రించి ధర్మేంద్ర,ఎమ్.డి.ప్రసాద్,కూనిశెట్టి మురళి, వెంకట రమణ, మేకా సాయి, అరవింద్, శ్రీరామ్, సోంబాబు, బుద్ధా నాగేశ్వరరావు, కొణికి మహేష్,వాసా సాయి, నారాయణ కాళిదాసు, వాసు నాయుడు,గొడవర్తి నవీన్, కురెళ్ళ భాస్కర్, వీర మహిళలు కావూరి వాణిశ్రీ, తుమ్మపాల ఉమా దుర్గ,గుదే నాగమణి 24,25,26 వ డివిజన్ల టీడీపీ ఇంచార్జీలు కడియాల విజయలక్ష్మి,మట్టా రంజిత్, చేకూరి గణేష్, టీడీపీ డివిజన్ నాయకులు ఆళ్ళ మోహన్, గణేష్,కావూరి జిన్నా, వేమూరి శ్రీధర్, కానాల శ్రీనివాస్,మాజీ ఎంపీపీ లంకపల్లి మాణిక్యాలరావు,సోమిశెట్టి రాము మరియు టీడీపీ నాయకులు జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..



## ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక నాయకుల పై జరిగిన దాడిని ఖండించండి

జన సముద్రం న్యూస్,04ఏప్రిల్,అనంతపురం. ఎన్టీఆర్ జిల్లా చందర్లపాడు మండలం ప్ర. ప .ఐక్యవేదిక అధ్యక్షులు నల్లాని కిషోర్, నందిగామ మండల బాధ్యులు నల్లని నరసింహారావు లపై జరిగిన దాడిని అనంతపురము జిల్లా ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు కే అల్తాఫ్ ,ఎం సాంబశివుడు ,కోశాధికారి టీవీ రెడ్డి ఒక ప్రకటనలో ఖండించారు . ఈ నెల రెండో తేదీన ఎన్టీఆర్ జిల్లా నందిగామ ఎమ్మెల్యే అనుచరులు స్థానిక ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక నాయకులపై దాడి చేయడం అమానుషం. ఐక్యవేదిక ఏ రాజకీయ పార్టీలకు కానీ సంబంధం లేదని, ప్రజాస్వామ్య పరిరక్షణ లక్ష్యంగా ఏర్పడిన స్వచ్ఛంద సంస్థ అని అన్నారు ప్రభుత్వంలో స్థానికంగా జరుగుతున్న లోపాలను ప్రశ్నించడం ,ప్రజలను చైతన్య పరచడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించే క్రమంలో స్థానిక సమస్యలపై ఎమ్మెల్యే ను ప్రశ్నించారని కారణంతో తమ అనుచరులతో దాడులు చేయించడం సరికాదని దాడులకు పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేసి,వారిపై తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.



## మరోసారి మానవత్వం చాటిన చింతమనేని ప్రభాకర్

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ ఏప్రిల్ 4జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం – టిడిపి నాయకుడు సుగ్గశాని గంగయ్య సహా మరి కొందరికి స్వల్ప గాయాలు – గన్నవరం విమానాశ్రయం నుంచి వస్తూ ప్రమాద పరిస్థితి చూసి అండగా నిలిచిన దెందులూరు మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్పెదపాడు,ఏప్రిల్ 04: ఏలూరు జిల్లా పెదపాడు మండల పరిధిలోని తాళ్లమూడి జాతీయ రహదారిపై గురువారం ఉదయం జరిగిన ప్రమాదంలో రెండు కార్లు ఢీ కొన్నాయి. అదే సమయంలో గన్నవరం విమానాశ్రయం నుంచి దుగ్గిరాల వస్తున్న దెందులూరు మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ప్రమాద పరిస్థితినీ చూసి తక్షణమే స్పందించారు.హైవే పెట్రోలింగ్ టీమ్ తో చర్చించి ఘటనా వివరాలు ఆరా తీశారు. ఈ ప్రమాద ఘటనలో స్వల్పంగా గాయపడిన పెదవేగి మండలం కవ్వగుంటకి చెందిన టిడిపి సీనియర్ నాయకులు సుగ్గసాని గంగయ్య సహా ఇతరులను పరామర్శించారు. తక్షణమే మెరుగైన సహాయం అందించేలా చర్యలు చేపట్టాలని హైవే పెట్రోలింగ్ సిబ్బందికి చింతమనేని సూచించగా, గాయాలపాలైన వారిని హైవే అంబులెన్స్ పై ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా ప్రమాద ఘటనను చూసి తక్షణమే స్పందించిన చింతమనేని ప్రభాకర్ కు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.



## పేకాటరాయుళ్లను అదుపులోకి తీసుకున్న పోలీసులు పేకాటరాయుళ్ల అరెస్ట్. 2850 నగదు స్వాధీనం

జన సముద్రం న్యూస్,ఏప్రిల్ 4 పుల్లల చెరువు.పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను శుక్రవారం అరెస్ట్ చేసినట్లు ఎస్సై ఫిరోజ్ ఫాతిమా తెలిపారు.మండలం లోని ఆర్.ఉమ్మడివారం ఎస్సీ కాలనీ లో పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని,వారి వద్ద నుండి 2850 రూపాయలను స్వాధీనం చేసుకున్నట్లు ఆమె తెలిపారు.వారిని అరెస్టు చేసి కోర్టు లో హాజరుపరచనున్నట్లు ఆమె తెలిపారు.



## 15 ముస్లిం కుటుంబాలు టీడీపీ పార్టీ లోకి చేరిక

జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 4, పల్నాడు జిల్లా,మాచర్ల నియోజకవర్గం, మాచర్ల టౌన్. పట్టణంలోని 28వ వార్డుకు చెందిన 15 ముస్లిం కుటుంబాల వారు తెలుగుదేశం పార్టీలోకి చేరడం జరిగింది. వారికి టీడీపీ, జనసేన బీజేపీ పార్టీల ఉమ్మడి యంఎల్ఏ అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## రైల్వే కోడూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల" 41వ వార్షికోత్సవం " అత్యంత వైభవంగా జరిగినది

### ఫీజులు కోసం పాకులాడే ప్రైవేట్ డిగ్రీ కాలేజీ ల కన్నా.... అన్ని రంగాలలో ముందున్న "రైల్వే కోడూర్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ విన్నా..." అంటున్న ప్రిన్సిపాల్ వారు





అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్:– ఏప్రిల్ 4 జనసముద్రం న్యూస్అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలో రైల్వే కోడూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో 41వ కళాశాల వార్షికోత్సవం అత్యంత వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వై.నాగరాజ నాయుడు అధ్యక్షత వహించారు.ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఈ విద్య సంవత్సరం లో కళాశాల విద్యార్థులు ఎంతో కష్టపడి చదివి మంచి ఫలితాలను సాధించడం జరిగింది.వీరిని మెరుగైన విద్యార్థులు గా తయారు చేయుటలో మా అధ్యాపక బృందం కలసి కృషి చేయడం జరిగింది. భవిష్యత్తు లో అన్ని విషయాలలో ముందుండాలని ఉన్నత విద్య ను అభ్యసించి మీ తల్లిదండ్రులకు అధ్యాపకులకు మంచి పేరు తీసుకువచ్చే విధంగా కృషి చేయాలని సామాజిక చైతన్యం కల్గి వుండాలని అన్నింటికీ సర్వరోగ నివారిణి విద్య కాబట్టి విద్య ప్రాధాన్యతను సమాజానికి తెలియజేయాలని సాంకేతికతను అందిపుచ్చుకొని సంఘం లో మంచి పేరు తెచ్చుకోవాలని కోరారు.తర్వాత కళాశాల ప్రగతి నివేదికను వివరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రిటైర్డ్ ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యస్ సుకుమార్ రెడ్డి విద్య ప్రాధాన్యత ను వివరించారు కోడూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల పూర్వ వైభవం తీసుకురావడం లో విద్యార్థుల పాత్ర ఎంతైనా వుందని నిరంతర విద్యార్థిగా రాణించాలని నిన్ను గూర్చి ఇతరులు మంచి గా చెప్పుకునే విధంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. కళాశాల వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలకు ప్రిన్సిపాల్ మరియు ముఖ్య అతిథి చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేయడం జరింగింది.కార్యక్రమం అనంతరం విద్యార్థినీ విద్యార్థులు ఎంతో ఉల్లాసంగా ఉత్సాహంగా సాంస్కృతిక కార్యక్రమాలు అయిన డ్యాన్స్,పాటలలో హోరెత్తించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి రమేష్ ఐ క్యు ఏ సి.కో ఆర్డినేటర్ శ్రీ జీ.దయానందం అధ్యాపకులు డాక్టర్ యస్ సుబ్రమణ్య రాజు డాక్టర్ ఈ.ప్రేమలత,డాక్టర్ జి. శివయ్య దాసరి మోషే, విశ్వనాథ్ ,వేంకట రమణ,జి.యస్.రెడ్డి అధ్యాప కేతర సిబ్బంది.విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

## గొల్లగూడెం గ్రామంలోఆర్సి ఎం చర్చ్ సిలువ ప్రతిష్ట కార్యక్రమంలో యువనేత వెంకన్న బాబు





(జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా గోపాలపురం నియోజకవర్గంప్రతినిధి) గొల్లగూడెం, ఏప్రిల్5:ద్వారకాతిరుమల మండలం గొల్లగూడెం గ్రామంలో ఆర్సీఎం చర్చ్ సిలువ ప్రతిష్ట కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ద్వారకాతిరుమల మండలం వైసిపి.యువనేత బొండాడ వెంకన్నబాబు ,పార్టీ ప్రెసిడెంట్ నిట్టా మురళి, ద్వారకాతిరుమల మండలం బూత్ కమిటీ అధ్యక్షులు చిలకా.సతీష్,మరియు పార్టీ నాయకులు, ఆర్.సి.యం చర్చ్ దైవజనుల ఆహ్వానం మేరకు పాల్గొన్నారు ఈ సందర్భంగా.మండల యువనేత బొండాడ వెంకన్నబాబు, దైవజనుల నుండి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం వెంకన్న బాబు మాట్లాడుతూ. సమస్తమానవాళి కోసం కరుణామయుని. జీసస్ జీవితమే మానవాళికి గొప్ప సందేశం'ఏసుప్రభువుమానవాళి పట్ల ప్రేమ, నిస్సహాయుల పట్ల కరుణ, శత్రువుల పట్ల క్షమాపణ కలిగి ఉండడం తను మానవరూపంలో ఈ భూమిమీద 33న్నర సంవత్సరాలు జీవించినప్పుడు చేసిన చేసిన బోధనలలో మానవులకి ఎన్నో విషయాల గురించి నేర్పించడం , ఆకాశమంతటి సహనం, అవధులు లేని త్యాగం. ఇవన్నీ తన జీవితం, బోధనలు ద్వారా జీసస్ లోకానికి ఇచ్చిన సందేశాలుఅని అన్నారు. క్రీస్తు దేవుని కృపతో ప్రజలందరూ ద్వారకాతిరుమల మండలం ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని కోరుకుంటున్నానని రాబోయే రోజుల్లో. సీఎం గా జగన్మోహన్ రెడ్డిని, గోపాలపురం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా ఉన్నటువంటి వనితమ్మ అఖండ మెజార్టీతో గెలుపొందాలని ఆర్.సి.యం దైవజనులు సంఘస్తులందరూ మీఅనుదిన ప్రార్థనలో మీరందరూచేయాలని నా యొక్క చిన్న విన్నపం అని కోరుకుంటున్నాని తెలిపారు. సిలువ ప్రతిష్ట కార్యక్రమంలో క్రైస్తవ విశ్వాసులు,గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .

## అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ కైకలూరు అసెంబ్లీ అభ్యర్థిగా లావేటి

జనసముద్రం న్యూస్ కైకలూరు ఏప్రిల్ 4అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ కైకలూరు అసెంబ్లీ అభ్యర్థిగా లావేటి వీర శివాజీని పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పివి సుందర రామరాజు నియమించారు. గురువారం విజయవాడలోని అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర పార్టీ కార్యాలయం నందు ప్రధాన కార్యదర్శి సుందర రామరాజు ఆధ్వర్యంలో లావేటి వీర శివాజీ పార్టీలో చేరగా కైకలూరు అసెంబ్లీ అభ్యర్థిగా నియామక పత్రాన్ని అందజేసి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. శివాజీ మండవల్లి మండలం లోకముడి గ్రామంలో విశ్వబ్రాహ్మణ సామాజిక వర్గంలోని వెంకటేశ్వర్లు దంపతులకు 1979లో జన్మించారు. ఎంఏ పొలిటికల్ సైన్స్ విద్యను అభ్యసించారు. 1995లో భారతీయ జనతా పార్టీలోకి ప్రవేశించారు.1997లో బిజెపి లో క్రియాశీలక సభ్యత్వం కలిగింది. బీజేవైఎం ఉమ్మడి కృష్ణాజిల్లా కార్యదర్శి, ప్రధాన కార్యదర్శిగా ఒక్కొక్కసారి చేశారు. బీజేవైఎం జిల్లా అధ్యక్షుడిగా 2008 నుండి 2014 వరకు సేవలందించారు. ఓబీసీ జిల్లా ఇన్చార్జి, రాష్ట్ర బీసీ సంఘం కార్యదర్శి, మరియు ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. 2013లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో లోకమూడి సర్పంచ్ పదవికి 60 ఓట్లు స్వల్ప తేడాతో ఓటమి పాలయ్యారు. 2015 నుండి 2016 వరకు కైకలూరు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గా పదవులు అనుభవించారు.కైకలూరు రైల్వే స్టేషన్ లో పలు ఎక్స్ ప్రెస్ ట్రైన్ లను హాల్టింగ్ కల్పించుటకు ఉద్యమం చేశారు. కాబట్టి ప్రజలందరూ గమనించి సింహం గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని శివాజీ కోరారు.








## సన్నరకం ధాన్యానికి పూర్తి మద్దతు ధర ప్రకటించాలి ఎమ్మార్వోకి వినతిపత్రం సమర్పిస్తున్న గోకవరం రైతులు

గోకవరం జనసముద్రం న్యూస్.ఏప్రిల్ 4 గోకవరం మండలం గోకవరం లో రైతులు ఆర్ ఎన్ ఆర్ రకం దాన్యం అధిక విస్తీర్ణంలో పంట వేసి ఉన్నారు మిల్లర్ల ఏక సామ్యం వల్ల ధాన్యం రేటు 1800 నుండి 1500 రూపాయల వరకు కాటా రేటు తగ్గించి రైతుల నడ్డి విరిచారు. మార్కెట్లో ఆర్ ఎన్ ఆర్ బియ్యం రేటు 1620 రూపాయలు, రైతుల వద్ద ఉన్న ఆర్.ఎన్.ఆర్ ధాన్య రకం 1500 కి చేస్తున్నారు. ఈ మద్దతు ధర రైతుల వద్ద నుండి తక్కువ రేట్ కి కొనుగోలు చేస్తున్నారని చెపుతున్నారు. సన్న ధాన్యం పంట దిగుబడి తక్కువగా ఉంటాదని రేటు ఎక్కువగా ఉంటే రైతులు లబ్ధి చేకూరుతుందని అంటున్నారు.. ఈ మద్దతు ధర విషయాలపై స్థానిక ఎమ్మార్వో కార్యాలయంలో రైతులు వినతి పత్రం సమర్పించారు. పాల్గొన్న రైతులు చింతల రామకృష్ణ గండికోటి శ్రీధర్ రాయవరపు అప్పారావు అలా బండి నాగేశ్వరరావు మరియు రైతులు పాల్గొన్నారు.





## మొగిలి వారి వివాహ కార్యక్రమం లో పాల్గొన్న జూలకంటి

జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 4, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, వెల్దుర్తి మండలం.నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల ఉమ్మడి యంఎల్ఏ అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి మండలంలోని యర్రబాలెం గ్రామంలో వేంచేసి యున్న శ్రీ హరిహర బాలనాగేంద్ర స్వామి వారి దేవస్థానంలో బుధవారం రాత్రి జరిగిన మొగిలి వారి వివాహ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. బ్రహ్మారెడ్డి వస్తున్న నేపథ్యంలో యర్రబాలెం, పట్లవీడు గ్రామాల టీడీపీ నాయకులు, కార్యకర్తలు, యువకులు పెద్ద ఎత్తున బాణసంచా కాలుస్తూ ఆయనకు అపూర్వ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కుర్రి శివారెడ్డి, కారంపూడి టీడీపీ నాయకుడు చప్పిడి రాము , యర్రబాలెం టీడీపీ నాయకులు నాదెండ్ల బ్రహ్మయ్య,రాయంకుల కృష్ణ,నలబోతుల రవి,రాయంకుల వెంకట్రావు,రాయంకుల కోటేశ్వరరావు (హెచ్ పీ గ్యాస్), జనసేన పార్టీ మండల అధ్యక్షుడు గంధం మల్లయ్య , మొగిలి సుబ్బయ్య, బాలయ్య, మొగిలి శీను,రాయంకుల చిన్న వెంకట్రావు,అలవాల శ్రీను,అలవాల రామారావు మరియు పట్లవీడు టీడీపీ నాయకులు బోయిన చిన్న లింగయ్య, ఈశ్వర రెడ్డి,బీరవల్లి రామిరెడ్డి,జి.లింగారావు , అంకమ్మ రావు, టిడిపి, జనసేన కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.